ఆంధ్రభూమి

సర్వవిషయములను చర్చించు సచిత్రాంధ్ర మాసపత్రిక.

స్థాపితము ౧౯౩౩.
సాలుచందా 1-8-0.

సంపాదకుడు :
ఆండ్ర శేషగిరిరావు, బి.ఏ.

సంపుటం : ౬. ఈశ్వర, ఆశ్వయుజము : నవంబరు, 1937. సంచిక : ౮.

సంపాదకీయ సమాలోచన

§. కాశీనాధుడు కళాప్రపూర్ణుడైనాడు :—

శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారికి 'కళాప్రపూర్ణ' బిరుదము నిచ్చుటకు ఆంధ్రవిశ్వవిద్యాలయపు సిండికేటునిర్ణయించెను. ఈ నిర్ణయము ప్రతిఆంధ్రుని హృదయమును ఆమోదముతో నింపగలదు. ఆంధ్ర దినపత్రిక, సచిత్రాంధ్ర వారపత్రిక, భారతిమాసపత్రిక మున్నగువానిచే వారు ఆంధ్రలోకమున జాతీయభావమును, విద్యావికాసమును అనంతముగ కల్గించినారు, కల్గించుచున్నారు, కల్గించగగలరు. కావుననే ఆంధ్ర ప్రజాలోకము ఏకకంఠమున వారిని దేశోద్ధారకులని పేర్కొన్నది. శ్రీవారికిప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు కళాప్రపూర్ణబిరుదము నీయనిశ్చయించుట ఆంధ్రప్రజాలోకము యొక్క మనోరథమును సఫలీకృతమొనర్చుటయే యగును. ఆంధ్ర విశ్వవిద్యాలయము ఏర్పడి చేసినసముచిత కార్యములలో నీ బిరుదప్రదానమొకటి కాగలదని నొక్కివక్కాణింప వచ్చును.

§. మార్టోరియము వారము :—

ఈనాటితో ప్రారంభమగుచున్న వారమును మార్టోరియము వారముగ నిశ్చయించి మదరాసు రాష్ట్రపురైతులందరును వివిధప్రాంతములందు సభలుచేసి తమకోర్కెలను తీరుమానముల ద్వారామంత్రి వర్గమునకు తెలుపవలసినదిగ అఖిలభారత రైతుసంఘాధ్యక్షులగు ఆచార్యరంగాగారు హెచ్చరించుచున్నారు. ఆందోళన యొక్కతీవ్రతను ప్రభుత్వమునకు తెలుపుట కింతకుమించిన సాధనములేదు. రైతుఋణభారముచే క్రుంగియున్నాడు. వాని సముద్ధరణము సత్వరముగ సాగవలసియున్నది. ఈవఱకు తగినంతఒత్తిడియుండుచో మార్టోరియము బిల్లువాయిదా పడకుండియేయుండును. ఇపుడైనను తగినంతఒత్తిడి ప్రభుత్వమునకు కలిగింప వలసియున్నది. మార్టోరియము వారమున రైతుజనుల కార్యవిధానమంతయు నీవిషయమున ఏకతానమగుగాక యనికోరెదము.

§. ప్రత్యేకకర్ణాటరాష్ట్రనిర్మాణసమస్య :—

ప్రత్యేకకర్ణాట రాష్ట్రనిర్మాణ సమస్యనుగూర్చి ఒకానొకకర్ణాట మహాశయునకు జాబువ్రాయుచు గాంధిమహాత్ముడీక్రింది యభిప్రాయమును వెల్లడించెను: 'ప్రత్యేకకర్ణాట

రాష్ట్రము ఏర్పడవలెనను భావమును ప్రతిఘటింపజాలరు. అందుచే ఆరీతిగా ఎవరుకోరినను అట్టివారికోర్కెలను కాంగ్రెసుమంత్రులు శ్రద్ధతో వినితీరవలయును.' ఆంధ్రరాష్ట్రమును గాంధీయు మహాత్ముని తలంపుఇట్టిదే అయిఉండునా? వారి అభిప్రాయము తెలిసికొనుటకు మన నాయకులేల ప్రయత్నింపలేదు? మద్రాసుప్రధాని రాజగోపాలాచారి ఏమనుకొనునో అని మన నాయకులు మొగమోటపడిరి కాబోలును!

౯ అరవ మంత్రులు : ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము :—

ఇటీవల అనంతపురమున ఉపన్యసించుచు పట్టాభి సీతారామయ్యగారు ఆంగ్లేయులు దేశీయులకు స్వరాజ్యమిచ్చినను అరవమంత్రులు ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము నివ్వనట్లు కానిని నుడివిరి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము సాగకుండ చేయవలయునను తలంపును, ఆంధ్రులకు [illegible]లకు వైషమ్యము పట్టవలయునను భావమును ఆదినుండియు రాజగోపాలాచారిగారికి కలదు కావుననే ఆంధ్రవిశ్వ విద్యాలయమునకు లక్ష్మీనారాయణగారి భూరిశమ [illegible]చేసి దాని యాజమాన్యమునుండి రాయలసీమను విడదీసి ఆంధ్రులకు అపార నష్టము [illegible] సుబ్బరాయన్‌ను మంత్రిగా చేసినాడు; పది మంత్రిపదవులు, పది కార్యదర్శి పదవులున్నను అందు ఒక్కపదవికూడ రాయలసీమ ఆంధ్రులకు లేకుండ చేసినాడు. అంతపై [illegible]లలోను ఆంధ్రులలో కలిగిన అసంతృప్తిని ఊతగాగొని ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు రాయలసీమవారు అంగీకరించుటలేదని రాజన్‌మంత్రిచే పలికించి ఆంధ్రులను ఊడికించుచున్నారు. ఇన్నివిధముల ఆచార్యులవారు 'శరగోపము' పెట్టుచున్నను ఆంధ్రుల కింకను తెలిసి రాదు. [illegible] యుండెనేని మొన్నటి బెజవాడ ఆంధ్రమహాసభలో రామకృష్ణరాజు గారు '[illegible] అసెంబ్లీలో కాంగ్రెస్ పక్షమువారు ఎట్టి భేదములేక ఒక జట్టుగ పనులు జరుపుచున్నారు. ఈయుద్యమము లేవదీస్తే అసెంబ్లీ కాంగ్రెస్ పక్షములో కొంత భేదాభిప్రాయ[illegible] ఏర్పడవచ్చును. కావున ఈ యుద్యమానికి ఇది సమయంకాదని అభిప్రాయము తెలుపుచున్నాను.' అని అనగలరా?

౯. మద్రాసు ఆంధ్ర కాంగ్రెస్ మంత్రులు : ఆంధ్ర రాష్ట్రము :—

[illegible] తమిళమంత్రులు ఆంధ్రరాష్ట్ర విషయమున నాస్తివాచకులు, శకున పక్షులు అయినారు సరి మనమంత్రులమాట యేమి? శాసనసభాధ్యక్షులయిన సాంబమూర్తిగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ప్రస్తుతము అవకాశములేదనినారు. ఈవిషయమై ప్రకాశముగారు పెదవి మెదపలేదు. వారు తాము ఆంధ్రులమను విషయమునే విస్మరించిరేమో! బెజవాడ సభలకు వత్తుమని వాగ్దానముచేసియు ప్రకాశము, సాంబమూర్తి గారలు రాకుండుటకు కారణమేమి? ముగ్గురు ఆంధ్రమంత్రులు, ముగ్గురు ఆంధ్రకార్యదర్శులు—వీరిలో బి. యస్. మూర్తిగారొక్కరే బెజవాడ ఆంధ్రసభలకు రాగల్గిరి. తమకాపురపు కాణాచి, తమకు [illegible]మిప్పు ఇచ్చిన పట్టణముఅయిన బెజవాడలో జరిగిన ఆంధ్రసభలో అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఎంతవరకు పాల్గొన్నారు? రాజగోపాలాచారిగారి మదరాసు కాంగ్రెస్ [illegible]త్వమునకు కాళేశ్వరరావుగారి బాధ్యత అనంతమైనది. తనతోడ్పాటుచే నాయకుడైన

వాడు తమజాతి కింతటి అపకృతి కావించుచుండ కాశీశ్వరరావుగారు మూకబధిరులై యుండుటకు కారణమేమి ? కారణమును పట్టాభి సీతారామయ్యగారు పేరోలగమున నిట్లు సెలవిచ్చినారు : 'అధికారానికివచ్చిన కాంగ్రెసుమంత్రులు ప్రత్యేకరాష్ట్ర నిర్మాణము విషయమై వేరే యభిప్రాయాలు తెలుపుచున్నారు. కాని పాపం మనము వారిని ఏమి అనకూడదు. వారు అత్తగారింటిలో కాపురముజేస్తున్న వారివలెనున్నారు. వారికి 9 మంది సవతులున్నారు. 8 మంది అత్త (కార్యదర్శులు) లున్నారు. 12 మంది ఆడబిడ్డ (డిపార్టుమెంటు అధికారులు) లున్నారు. అంతేకాక అత్తగారింటిగుట్టు యే ఇల్లాలుకూడ పుట్టింటిలో చెప్పదు. కావున వారు నోరుమూసుకొని ఆవిధంగా వుండవలసివచ్చింది.' ప్రకాశము, కాశీశ్వరరావు ప్రభృతులు ఆంధ్రరాష్ట్ర విషయమున మూక బధిరులు ఎందుకున్నారో ఇప్పటికైన తెలిసినదా ?

౬. శ్రీ. శే. విజయనగరము రాజావారు :—

మదరాసు రాజధానిలోని మిక్కిలి ధనవంతమైన జమీందారీయగు విజయనగర జమీందారీ అధిపతులగు శ్రీ అలక నారాయణరాజ గజపతిరాజబహదరువారు అక్టోబరు ౨౯-వ తేదీని వేకువజామున మదరాసుకుచెందిన మైలాపూర్‌లోని స్వగృహమున మరణించిరి. మరణించుసరికి రాజావారికి ముప్పదియైదు సంవత్సరములు. రాజావారికి మూఢనమ్మకములు లేవు. బొబ్బిలియుద్ధమునాటి ఆనందగజపతి కాలమునుండియు విజయనగర సంస్థానాధీశ్వరు లెవరుకాని ఒకానొక పిచ్చినమ్మకముచే రాజమహేంద్రవరము రాకుండిరి. రాజావారు ఆ పిచ్చినమ్మకమునకు దాసులుగాక బహువారములు రాజమహేంద్రవరమున నుండిరి. అజ్మీరు మేయోకళాశాలలో విద్యనభ్యసించుటయేగాక స్వదేశమునను, ఐరోపాఖండమునను సంచారముచేసి విశేషమగు లోకానుభవము సంపాదించిరి. రాజావారు వినోదప్రమోదములు గడితేరిన జాణలు. మొన్నటి ఎన్నికలలో కాంగ్రెస్ వెల్లువలో జమీందారులు నామరూపములు లేకుండపోయిరి. శ్రీవారుమాత్రము ఎన్నుకొనబడిరి. దీనినిబట్టి శ్రీవారి ప్రియవాదిత్వము, ప్రజారంజకత్వము తేటతెల్లమగును. ఈ మేధావికి కుటుంబసౌఖ్యము కొఱవడినది, సంస్థానము కోర్టు ఆఫ్ వార్డ్సువారి పరిపాలనకు అప్పగింపబడినది. 30-7-1937 తేదీని సంస్థానము తిరిగి శ్రీవారి స్వాధీనమైనదికాని ఆయుర్దాయము లేకపోయినది. తెలివికి తగిన దృష్టి, పరిరక్షణకుతగిన వినియోగము, విజ్ఞానమునకు తగిన వికాసము లేక శ్రీవారి జీవితము వ్యర్థమైనది.

౭. బెజవాడ ఆంధ్రసభలు :—

జయప్రదముగ ముగిసినందులకు సంతోషింపని యాంధ్రుడుండడు. శ్రీ చల్లపల్లి రాజావారు ఏనుగులను, ఒంటెలను, గుఱ్ఱములను ఇచ్చి ఊరేగింపుటుత్సవమును బ్రహ్మాండముగ సాగించి ఆంధ్రులలో కార్యశౌర్యమును రేకెత్తించినందుల కెంతయు అభినందింపవలసియున్నది. రేకెత్తిన కార్యశౌర్యము చల్లబడకుండగ నుండుచో బెజవాడ ఆంధ్రసభలు చరితార్థములగును.

ఆంధ్రారవశాస్త్రీయులకు అపూర్వదర్శకము

కళాకన్యకు తారాహారము - -

పవిత్ర ప్రణయ నిరూపకము - -

కళాలక్ష్మి బొమిడికపు గారుత్మతము -

రాధాకృష్ణ
(తెలుగు)

శ్యామసుందర
(అరవము)

ఒకేసారి విడుదల

విజ్ఞానులు — విద్యార్థులు — ప్రజ్ఞులు — పండితులు

సహకారములు

ఏర్చి కూర్చిన నట నటీ బృందము.

వివరములు :

లక్ష్మీ సినీటోను (లిమిటెడ్)

146, బ్రాడ్వే, మదరాసు.

ఆంధ్ర బ్రాంచి : రాజమండ్రి.

VETAPALEM.

డిసంబరులో ! కన్నులపండువకల్గించు ఎదురుచూడుడు !!

నెల్లూరు శ్రీరామా ఫిల్మ్సు వారి

రెండవ అద్భుత తెలుగుటాకీ చిత్రము.

చిత్రనళీయము లేక నలదమయంతి



యిందు పాల్గొను నటీ నట రత్నములు.

మాధవపెద్ది,	నాగరాజరావు,	అద్దంకి,	సరసీరుహాం,
కాళీచెంచు,	రాధాకృష్ణయ్య,	శ్రీరంజని,	లక్ష్మిరాజ్యం.

ఇందలి కథావస్తువు ఆంధ్రులకు చిరపరిచితమైన నలదమయంతుల ప్రణయ గాథ, రమ్యమైన ఘట్టములు—మధురగానములతో విలసిల్లుచున్నది. ఆంధ్రులకు రామిరెడ్డిగారు ఒసగిన ఒక అపూర్వ బహుమానము.

డైరక్టరు : కవి :
కవికోకిల దువ్వూరి రామిరెడ్డి.

గానము :
హెచ్చి. ఆర్. పద్మనాభశాస్త్రి.

అసిస్టెంటు డైరక్టరు :
బాలన్.

శిల్పి :
యస్. వి. యస్. రామారావు.

For Booking apply to :—

SREE RAMA FILMS, LIMITED,

NELLORE.

దీపావళి నిజస్వరూపము

దీపాలపండుగ విజయచిహ్నము. ఇట్టి విజయమీ విజయదశమి దీపావళి మధ్యనే సాధారణముగా కల్గుచుండును. పురాణ పురుషులందరును విజయార్థులై యీసమయమునందే బయల్వెడలిరి. జ్ఞానవిజయమునకుకూడ ఇవే మంచిరోజులు- ప్రకృతి విజయమునకుకూడ ఇవే మంచిరోజులు. ఇట్టి విజయములకు చిహ్నములే దీపములు వెలిగించుట. ఈ యాచారము అనాదినుండియు వచ్చుచునే యున్నది. శ్రీరాముడు సింహాసనము నధిష్టించినప్పుడు వైదిక కాలమున ఇంద్రునిపూజించి విజయలక్ష్మిని చేపట్టినప్పుడు, గోపాలుడు గోవర్ధనగిరి నెత్తినప్పుడు, అశోకుడు బౌద్ధధర్మోత్సవము చేసినప్పుడు దీపములు వెలిగించిరి. యముని, విష్ణువును, లక్ష్మిని, కాళి, ఇంద్రుని, కుబేరుని, శ్రీరాముని, కృష్ణుని, హనుమంతుని మొదలగువారిని పూజించునప్పుడు వారివారి విజయ చిహ్నములుగా దీపాల వెలిగించి సానుభూతి చూపుట ఆచారము కాని మన మనుకొనునట్లు సత్యభామా విజయమునకు మాత్రమే కాదు.

నరకాసురుడు భూదేవికుమారుడు. మనము ప్రతీరోజూ చూస్తూనేయున్నాము యీ ముద్దుబిడ్డను. వర్షాకాలంలో నానియుండుటచేత భూదేవి చీదరగానుండును. అట్టి స్త్రీకి పుట్టినవాడు మాత్రమెంత అందంగానుండును శీతాకాల ప్రారంభపు రోజులు చెరువులనిండా నీరుచేరియుంటుంది ఎక్కడచూచినా బాడి, పసరురోజులు, కాబట్టి కావలసినన్ని రోగాలు యీగలు ఎగురు పురుగులు- కీచారాయి కీర్తనలు- బోదురుకప్పల రామనాలు మళములు- పొట్టమీదఉన్న చేలనుతినే పురుగులు మనిషిని వణికించే చలిగాలి- యిళ్లలో చీదర భయంకరమైన దీర్ఘరాత్రులు యిట్టి రాక్షసుని సంహరింప ఆలోకకల్యాణ పురుషుడగు శ్రీకృష్ణుడంతటివాడికికూడా సాధ్యము కాలేదు. గృహానికి నేను అధికారిని కాని నీవు కాదని చెప్పుచు శ్రమఎరుగక యింటిని శుభ్రపరచి యింటినిండా దీపాలు పెట్టి. అందము కలిగించింది ఆ యిల్లాలు అందుకునే నేఉకూడా అందరు ఆమెనే అనుసరించుచున్నారు. వినాయకుని పేరిట ఎలుకను పూజించియో లేక భయపెట్టియో పంటలను కాపాడుకొందురు. ఇదిఒకరోకరూపమున పాశ్చాత్య దేశములలోకూడ కలదు. ఇట్టి పూజలన్నియు చాలవరకు సస్యదేవతారాధనయని చెప్పవచ్చును.

వామనుడు కేవలం సూర్యుడు. బలిచక్రవర్తి ధాన్యం- కర్షకుడు అగునుచూచి దేవునిపై ఆధారపడి ధాన్యాన్ని పాతాళలోకానికి తొక్కుతాడు అంటే అకుపోయుట—సస్యములు అన్నియు పొట్లువిప్పు సమయమిదే కావున వెన్నుయొక్క రాకకు సంతోషిస్తాడు. దీనినే బలిచక్రవర్తి మరల రాజ్యానికి వచ్చుటన్నారు కవులు. ఆ వెన్ను మరి బలికాదు?

సూర్యునిచే చేయబడినది కాలము. కాలమే యముడు. యముడు సూర్యపుత్రుడు. కాలమును వృధాచేయకపోవుటయే వానినిపూజించుట. దీర్ఘరాత్రులు గనుక పెందరాళే నిద్రపోయి అమూల్యమగు జీవితమును వృధా చేయక కొంత ప్రకృతికిశోభ కలిగించి నీవు శోభపొందుటయే దీనియర్థము. అందుకునే యీ దీపాలపండగలు శీతాకాలము నెల రోజులు వుండును. ఇట్టిదీపాలకు ఆయాపూజలననుసరించి వివిధనామములు కూడ నీయబడినవి. ఆదిదీపము ఋగ్వేదములో వర్ణింపబడెను. ఇది ఆధ్యాత్మ జగత్తునకు జ్యోతి. నివాతస్థదీపము

జ్ఞానదీపము, నిర్వాణదీపము, విజ్ఞానదీపము, అంతర్దీపము, మాయాదీపము, ప్రాణదీపము, మణిదీపము, ప్రియతమదీపము, ప్రేమదీపము, అని వివిధనామముల నామములు గీతాది గ్రంధములలో పేర్కొనబడియున్నవి.

శౌర్యరక్తము ప్రవహించురోజులివి. అది లేనిచో తప్పత్రాగి ఉద్రేకమును కల్పించుకొనుటయు కలదు. నవరాత్రులు సుమారీదినములలోనివే అప్పుడు బెంగాలులో జరుగు అల్లకల్లోలములు వర్ణనాతీతములు. దుర్గా, శ్యామా వాసంతీపూజలని మానవులను సైతము బలిదానమిచ్చుచుందురు. మనప్రాంతములలో కోడిపందెములని రణరంగమున దిగి చేయరాని పనులుచేసి సర్వస్వమును గోల్పోవుదురు. తుట్టతుదకీ శౌర్య మీావిధముగా పరిణమించెను.

అనాచారములు ప్రబలి, చిల్లరరాజ్యములనేకములై, ఒకరిపై నొకరు కత్తినూరుకొని యుద్ధమునకు బయల్వెడలిన ఆమహాభారత వీరుల సమయమిదియే. ఈసమయమునే శ్రీకృష్ణుడుకూడ ప్రోత్సహించెను.

కాబట్టి పాఠకమహాశయులారా ! కవికలముచుబట్టి గ్రంధములు తిరిగినది. వైజ్ఞానికుల యభిప్రాయములు వేరు. వానిని గ్రహించి అట్లాచరించుటయే మనకర్తవ్యము.

—కవికలము.

భాగ్యసౌధము

రచయిత:

శ్రీ గిర్రాజు రామారావు

(సగసంచికతరువాయి)

సానుభూతి కీ క్రింది నాలుగు విషయములు సహాయము చేయును.

1 ప్రేమ, 2 ఉదారత, 3 మర్యాద, 4 సుజ్ఞానము.

ప్రేమ పూర్తిగా అబ్బిననాడు యీనాడు ఉండి రేపు పోవునది కాదు. అప్పుడప్పుడు తాత్కాలికముగా కలుగు ప్రేమ ప్రేమ కాదు. ఉద్రేకములో జనించు ప్రేమ శాశ్వతమైనది కాదు. ప్రతిఫలమును వాంఛించు ప్రేమ దృఢమైనది కాదు. ప్రేమ జీవనమునకు మొదటి మెట్టు. ప్రేమను వెడలగొట్టి హృదయకవాటమెప్పుడు మూసికొనిపోవునో, అప్పుడు మనుజుడు ప్రేమాగారపు వాకిట ప్రాణమువాయును. అలౌకిక సౌందర్యమును దర్శించుచున్నది ప్రేమ. ప్రేమ మానవుని నిర్వైరిగా చేయుచున్నది. ప్రేమమూర్తియే యొకప్పుడు భయంకరరూపమునుదాల్చి దుష్టశిక్షణము శిష్టరక్షణమునకు బయలుదేరును. ఇట్టివారే మన యవతారమూర్తులు.

సానుభూతికి చెల్లెలు ప్రేమ. ఉదారత తమ్ముడు. ఉదారుడగువాని హృదయము విశాలము. అతడందరిచే యాకర్షింపబడును. నలుగురిలో పలుకుబడిగలవాడై యుండును.

కలుగుచున్నప్పుడు ఇచ్చుటకూడ ముఖ్యమైనదే. [illegible]వానికి కలుగనేకలుగదు. ఇది ప్రకృతిధర్మము. ఇచ్చుటనుగూర్చి ప్రతి మత ప్రచారకుడును బోధించియేయున్నాడు. దీనివలన స్వార్థమనునది మరుగుపడిపోవును. వారుసంఘములో అభిమానమును సంపాదింతురు. ఈయలేనివాడు సంఘమును జూచి భయపడును. దానికి దూరముగానుండును. ఆనందమనినచో డబ్బు ఖర్చగునని భయము.

కష్టించి సంపాదించుకొని ఖర్చుపెట్టువానికంటె ధనముగడించి దానిని వాడుట కధికారము వదలుకొన్నవాడు ధనవంతుడనుటకు వీలుండునా?

విదేశములలో సాధారణముగా ధనవంతులందరు దానధర్మములు చేయువారే. వారిధనము సంఘసేవకే యుపయోగింపబడును. అట్టివారికే రాబడి ఎక్కువ- కోటీశ్వరులై యున్నారు మనదేశమునందుకూడ మానవసేవకై ఖర్చుపెట్టువారే ధనవంతులైయున్నారు కాని ధనము కూడపెట్టినవారు కారు. కూడబెట్టినవాడు ధనవంతుడేల కాదందురేమో, అతనికా ధనమును ముట్టుకొనుట కధికారము లేదు. కాబట్టి ఉదారస్వభావులకే యీసద్గుణమబ్బును. వారే జీవితములో విజయమందుదురు. వారే ఆత్మస్వతంత్రులు వారిచేతులకుగూడ స్వతంత్రమే.

మర్యాద అనునది దైవత్వమును బొందిన సద్గుణము. మర్యాద అనుభవముమీద గడింపదగినది. మనసు నిలకడమీదగాని ఇదియబ్బదు. విషయవాసనలను అణచుకొన్నగాని ఇది లభింపదు. ఈవిధముగా మర్యాదనుపొందినవాడే 'పెద్దమనిషి' పెద్దమనిషికి అందరును మిత్రులే. అతనికి విరోధులుండరు. అతని మర్యాదలో జ్ఞానమిమిడియుండును. అతను కోపము నణచుకొనును. ఇతరులకోపము నెట్లు తగ్గింపవలెనో

తెలిసికొనియుండుగా, మర్యాద తెలియనివారు సాధారణమైన జీవితసమస్యలలో చిక్కుపడి సంఘములో పనికిమాలినవారగుదురు కాని మర్యాద తెలిసినవారికి గందరగోళములు పట్టవు. పట్టినను సులభముగా తప్పుకొనును.

సానుభూతివలన కల్గునదియే సుజ్ఞానము. సానుభూతిగలవాని మనసు చక్కనిజ్ఞానమును సంపాదించును. అనుభవముమీదగాని వాదనమీద యీజ్ఞానము కలుగదు. వాదనవిషయమును ముట్టునుకాని సానుభూతిలోన తరచిచూచును. సానుభూతి లేనివాడు వంకపై టోపీ, కోటు చూచి మనిషి నిలచున్నాడని తలంచునుకాని దయాస్వరూపుడు మనుష్యుని చూచును కోటు, టోపీని గమనింపడు. ప్రేమ యొక్క స్వచ్ఛమైన స్వరూపము సానుభూతి. ఇది మానవహృదయములలో జొరబడి పరీక్షించును. కాళిదాసు షేక్స్పియర్లు ఇప్పుడు లేరుకాని వారివారి పుస్తకరూపముల జీవించియేయున్నారు. వివిధ పాత్రలను చిత్రించి వారితోపాటు ఏడ్చిరి- నవ్విరి- ఆడిరి- వారువారిని తెలిసికొన్నదానికంటే యీ మహాకవులే ఎక్కువ తెలిసికొనిరనుటలో వింతలేదు వారికి పక్షబేధములు లేవు. విరోధములేదు. వారి సానుభూతి అందరిని ప్రేమించినది.

సానుభూతిగల సుజ్ఞాని ఆలోచనలు స్వతంత్రముగానుండును. అతడు పీల్చుగాలితో యానందమును గూడ పీల్చును. అతడు మనుజప్రపంచోద్యానమున నే కాయ గిల్లినను, ఏతీగలాగినను, ఏపూవు నంటినను ప్రేమరసధార లొలకును. అతడు మేలుకొనియే ఆనందసామ్రాజ్యమును కంటియెదుట జూచుచుండును.

౬
సహృదయత

మానవసంఘ మీ సహృదయతచే గట్టబడియున్నది. సహృదయములేనివాడు ప్రపంచమునే విశ్వసింపడు. విశ్వాసములేని జగత్తునకు వినాశనము తప్పదు. పరస్పరము విశ్వాసపాత్రులుగా నుండుటకే యీజీవితము నిర్మింపబడియున్నది. మోసమునకు పుట్టినిల్లు వ్యాపారమని కొందరుతలంతురు. వారు కూడ పరస్పర విశ్వాసముతోనే వ్యాపారము కొనసాగించుచున్నారుగదా!

మానవసంఘము సత్యముపై నాధారపడియున్నదని యందరెరిగినదే! సహృదయత ఉన్నగాని సత్యము అలవడదు. సత్యవంతు లనేకమంది పుట్టి యూరుపేరులేక పోయిరి. కాని సత్యము నిలువబడియే యున్నది. ఇది ఈశ్వర నియమము. అది మిధ్యరూపమున నందరిలోనున్నది.

అవిశ్వాసము కలవానికి ప్రపంచమంతయు మోసముగా కనుపించును. వారే 'పాడులోకం' అంటూ ఉంటారు. కామెర్లుకలవానికి ప్రపంచమంతా పచ్చగానే కనుపించునుగదా! మానవసంఘములో మంచిని కనుపెట్టలేనివాడు ముందు తన్నుదా బాగుపరచుకొనవలెను. సంఘము ఒకప్పుడు చెడుగా తిరుగవచ్చునుకాని లోకము వానిని 'మరమ్మతు' చేయుటకు వేచియుండును.

జగన్నాటకమున మనుష్యుడొక పాత్రధారి. ఈతనికి వేషములు పనికిరావు. భంగిమములు చెల్లవు. డాంబికము చేయరాదు. లేనిపోనివి తెచ్చిపెట్టుకొనకూడదు. ఈనాటకనియమముల నతడనుసరింపనిచో నతని కందులో విజయము చేకూరదు. కీర్తిని పాడుచేసికొనును.

సహృదయము కలవాని హృదయము చాల ధృఢమైనది. గొప్ప తెలివిగలవానికిగూడ నింత ధృడముగా నుండదు. సహృదయతను బట్టియే మానవుడు కీర్తివంతుడగును. సహృదయత, సద్గుణము ఈ రెంటికిని దగ్గరసంబంధము. ఇందులో నేదితగ్గినను రెండవదికూడ తగ్గిపోవును. వీనితో అవిశ్వాసము ప్రబలును. దీనితో నసత్యము దానినుండి మోసము కపటములు వృద్ధియగును. అట్టివాని హృదయకూపమున చీకటితప్ప వెలుతురుండదు.

ఒకనినిగూర్చి 'ఈరూపాయి ఇక్కడ చెల్లద'ని పల్కుట మనము వినియేయుందుము. రూపాయిలో కలితీలేనిచో నెప్పుడైన, ఎక్కడైనను చెల్లును.

అట్లే మనుష్యులును. వారి మాటలు వినుటే వారి హృదయమును తేటపరచును. వారి హృదయమునుండి వెలువడుధ్వని నిర్మలమై ప్రతి హృదయమునందును జొరబడును వెంటనే వారి మంచిచెడులు తేలిపోవును. చెడుప్రోత చెవికి వినబడును అట్లే చెడుగుణము హృదయమునకు తట్టకపోవు. తన్నుతా బొగడుకొనువాడు తన్నుతానే మోసగించుకొనుచుండును. నిజానిజముల నింద్రియములే తెలిసికొనును. ఆత్మకుమాత్రము తెలియకుండునా? ఇది సరియైన న్యాయవిచారణగూడ చేయగలదు. ఏవిషయములోనుండియైనను చెడునుండి మంచిని అబద్ధములోనుండి నిజమును వేరుచేయగల శక్తి దీనికున్నది. వేలు గ్రంథములలోనుండి వెలువడు ఉత్తమగ్రంథమును గ్రహించుట వేలు నీతులు చెప్ప జనసమూహములో ఒక్కని నీతియే చక్కగా పట్టుబడుట ఈయాత్మవిచారణమువలన కలిగినదే!

డాంబికము చౌకపదార్థము. అనుకరణ మసహ్యమైనది. అనుకరణము నీడవంటిది. అసలైనది విలువకలది. అట్టివాడు సామాన్య మానవునికంటె పెద్దవాడు. డాంబికమువలన వ్యక్తిత్వమే నశించును. స్వతంత్రత గలవానికి జయముతప్పదు. అది శాశ్వతమైనది. స్వతంత్రముగా నుండుటయే మానవుని పరమావధి. ఇతరులపై యాధారపడియే గుణమును అభివృద్ధి చేసికొనరాదు. కపటి ప్రపంచమును, ప్రపంచ నియమములను మోసపుచ్చజూచును. అతడు మోసపుచ్చగలది తుట్టతుద కొక్కటియే. అదియే తన యాత్మ. దానికి వినాశనము తెచ్చిపెట్టుకొనును. అనుకరణమువలన అసలునే త్రిప్పదలంచునుకాని నీడనీడే, అసలు అసలే. ఆనీడ నిలచుటకుగూడ తావులేదు. అతడు చివరకు ఒంటరిగా విడువబడును. దరిద్రుడగును. జీవితములో కంగారుపడును. లోకమునకు భయపడును. జగత్తు ననుమానించును. విచారమధికమగును. కాబట్టి ప్రపంచమును నమ్మి సంచరింపక అపనమ్మకమున కలవాటుపడి చెడిపోవువానికి వేరుగా నరకములేదు.

సహృదయ కలవాని మనస్సులో క్రిందినాలుగు సద్గుణములుండును.

1 సరళత, 2 ఆకర్షణ, 3 సూక్ష్మదృష్టి, 4 శక్తి.

సరళత స్వభావసిద్ధమైనది. ప్రకృతిలోని వస్తువులన్నియు సరళములై, స్వచ్ఛములైయుండును. అందువలననే వాని లోపములు, భావము గానము కూడియుండును. ఆవస్తువులెట్లున్నవో వానినట్లే చూచుచున్నాముగాని ఎట్లుండవలెనోయని చూచుటలేదు. మానవసంఘము మినహా ఎచ్చటను మోసమనునది లేదు. పుష్పము అందముగా నుండవలెననుచో ఇప్పుడున్నంత ఆకర్షణీయముగా నుండక యుండునేమో! ప్రకృతిలో మనము చూచుచున్నదంతయు, అసలు ప్రకృతి సౌందర్యమనియే చూచుచున్నాము. ఏవస్తువుకూడ అంతకంటె బాగుగానుండుటకై సలహా నీయుటేమిండా ఉన్నాము. ప్రతివస్తువు తనకుతానే అందముగా కనుపించుచున్నది. ఇందులకు కారణము సరళతయే.

'పల్లెలకరుగుడ'ని ప్రతివారు ఘోషించుచున్నారు. అచ్చట సృష్టిసౌందర్యముల ననుభవించి సరళత ననుకరించుటకేయని తెలిసికొనవలెను కాని మనతోపాటు మన బుద్ధులనుకూడ తీసికొనిపోగూడదు. స్వచ్ఛమైన సరళమైన జీవితమును గడపుటకై పల్లెవాసముగాని బస్తీలలోని పద్ధతుల నచ్చట చక్కగా అలవరచుకొనుటకు గాదు.

మానవుడు సరళతలోనుండియే పైకివచ్చినాడు. వచ్చినకొలది సరళత అన్నివిషయములలోను మృదువుగా నుండవలెను. ఈ నియమమును పాటించినవారే మహానుభావులైనారు. కాని వారు ప్రపంచరంగమున వేషభూషణములతో వెలయుచున్నారు. అందువలన సామాన్యమానవులుగనే నిలుబడియున్నారు. "నేను పోవులోపుగా పెద్దవాడనైపోవలెను" అనువాడెన్నడును పెద్దవాడు కాజాలడు. తానగుచున్నట్లు అనుకొనును- ధనమిచ్చి అనుపించును కాని తనసర్వస్వమును సంఘమున కర్పించినగాని తాను పెద్దవాడు కాజాలడని తెలిసికొనడు. రక్తమును, కన్నీటిని

సమర్పించిన గాని యతడు గొప్పవాడు కాజాలడు. గొప్పవారమనుపించుకొనుచున్నారు- నిజానిజములు వారికే తెలియును లోకమునకే తెలియును. సహృదయతకలవాడే సరళస్వభావుడగును.

రెండవది ఆకర్షణ. సరళతలోనుండియే ఈశక్తి వెలువడును. అందువలననే ప్రకృతిలో ప్రతివస్తువు ఆకర్షణీయముగా నుండును. మానవులలోని ఆకర్షణమును 'మాన్యత' అనవచ్చును. అనగా సంఘములో గణింపదగినవాడుగా అగుట కొకతాయత్తు కనిపెట్టబడినదట (పర్సనల్ మాగ్నటిసమ్) ఇది విచిత్రమైనదే. తంత్రసహాయమున వ్యక్తిత్వమును బోగొట్టుకొని, సరళతవిడనాడి పైకివేషము వేసికొని తయారగుచోంగ ఒకదానిలో కొనిచో మరియొకదానిలో పట్టుబడగలడు. ముఖము అందముకావచ్చును. శరీరమున కందము తెచ్చి పెట్టవచ్చునుకాని మనసునకందమెవ్వడు తేగలడు. గుణమునకు బలమెవ్వడీయగలడు? ఇవికలిగినవానికీ సహృదయత అబ్బును. అతనిదే సరళత. అతని ముఖమునగల కాంతి ఎన్ని తంత్రములు చేసికొని అందముచేసికొన్నను మించదు. సహృదయతగలవారు తమశక్తిని, అందమును, తమ సద్గుణములనుగూర్చి తలంపనే తలంపరు ఏల్లయన తమ్ముగూర్చి తాము విచారించుకొనరు. ఇతరులచే ఆకర్షింపబడుదురు. వారి సహృదయతను, ప్రేమను, మర్యాదను వీరు జయింతురు.

సహృదయతకు సంబంధించిన మూడవది సూక్ష్మదృష్టి. పైనకనుబడు నటనల నన్నిటిని పెగల్చి లోన ప్రవేశింపగలదే యీదృష్టి. సహృదయతగలవాని చూపు కపటముగలవాని తలవంచగలదు. అతడు నిజానిజముల సులభముగా తెలిసికొనగలడు. సరళమైన జంతుజాలము లేవియో, అపాయకరములైన వేవియో మనము సులభముగా తెలిసికొనజాలినట్లు, అతడుకూడ సంఘములోని మానవుల మంచి చెడ్డలను సులభముగా తెలిసికొనగలడు.

దీనితో చేరియుండునదే శక్తి. ఈశక్తి వెనుకటి శక్తివంటిదికాదు. దుర్గుణములను తీసివేసి మంచిని అభివృద్ధిచేయగలశక్తి. ఈశక్తి యతడు వచ్చిన పిమ్మటకూడ ప్రబలుచునేయుండును. ప్రపంచమంతయు నావరించువరకు అతనిశక్తి అంతరింపదు. అట్టి శక్తియే మన యవతారపురుషులకున్నది. విదేశ మత గురువులకుగూడ నీశక్తి బాగుగాయుండెను. అది నేటికిని నిలచియున్నది. అవతారపురుషుడు తన శక్తిని ఎల్లప్పుడు ప్రకటింపలేదు. ఏదో ఒక సమయమున ఒక్కనికే వెల్లడిచేయును అది ఆనోట ఆనోట పడి నేడుకూడ ప్రజ్వరిల్లుచున్నది.

ఆశక్తియే భాగ్యము. ఈభాగ్యమునకు. ధనముతో పనిలేదు. అయినను సహృదయము కల్గి పనిచేయువానికి ధనమునకు లోటుండదు. వేషభూషణములలో మాటమంచిలో సరళతగలవానికి ధనము నిలువయుండును. భాగ్యసౌధమున నీస్తంభము కట్టగలవానికి శాశ్వత సౌభాగ్యము సిద్ధించును.

౭
నిష్పక్షపాతము

అనసూయ దిగ్విజయము. ఆరోగ్యము, విజయము, ఆనందము, భాగ్యమునకు అడ్డముగా నిలచునదియే అసూయ. అదిలేనినాడు ఊహలోపుట్టిన విరోధులందరు మిత్రులుగా కనుపింతురు. అసూయకలవాని జీవితమొక పరుగుపందెము. అతని కంతుదొరకదు. అసూయగలవానికీ పరుగు బలముకూర్చునదిగా కనుపించును. అందులో నగని కానందమబ్బును.

నిష్పక్షపాతమును సంపాదించుటకై, ఒకడు తన యెదుటి చెడువస్తువులను తీసివైచుకొని అన్నిటిని సమానముగా జూడవలెను. ఈబుద్ధిగలవాడు పర్వతములనే తీసివేయగలడు కాని అసూయాపరుడు హృదయమునందు పెద్ద పర్వతపంక్తిని తయారుచేసికొనును. దాని యావలనేమియూ లేదనియే యతడు తలంచుచుండును. ఈపర్వతశ్రేణిని తీసివేయగలుగుచో దానివెనుక విశాలమైన ప్రదేశము ప్రజ్వరిల్లుచు కనుపించును. కాని అసూయను తీసివేయలేకపోయినచో, ఎంత సంతోషము తప్పిపోవును, ఎంతో

మిత్రులు తప్పిపోదురు, ఎంత ఆనంద మారిపోవును, ఎంతభాగ్య మడుగంటును! అసూయలో స్వతంత్ర మెన్నటికిని కలుగదు. కొందరు తాముపట్టినపట్టుపై అనసూయలోనుందురు. దానికై వాదింతురు. ఒకరి యాలోచల పాటింపరు. ఇట్లే తనజీవితములో తాను ప్రేమించిన ప్రతి విషయముపైన అనసూయజూపి నచో, అది అసూయ గాక మరేమగును? అతని యాలోచన లర్థములేనివియైనను ఇతరులు చెప్పినవి విశ్వసింపడు. ఇట్టివాని హృదయము విశాలముకాదు. బుద్ధి వికసింపదు. అతడెల్లప్పుడును చీకటిలోనే మునిగియుండును.

అతడు సంఘమునకు వెలియైయుండును, అసూయాపరుడు క్రొత్తవెలుగును జూడడు. క్రొత్త అందము గిట్టదు. తానొక్కడే వెలుతురులో నున్నట్లు తక్కిన ప్రపంచమంతయు చీకటిలోనున్నదని తలంచును.

ఈ మానవసంఘము తర్క వితర్కములలోబడి యుంటచే రెండుపార్టీలుగా చీలియున్నది. ఎవరి మతమువారిదే- ఎవరి నీతివారిదే- ఎవరితత్త్వమువారిదే- ఈపార్టీలకు సర్వసమభావమునుగూర్చు వారెవరు? ప్రకృతి వీరిద్దరనుకొంతవరకు సమముగా చేయుచున్నది. బుద్ధి వికాసములేనివారికి బుద్ధినిచ్చుచున్నది. అందరిని ఒకేత్రోవలో బెట్టుచున్నది. ఆత్రోవయే సత్యము. అందులో నిష్పక్షపాతమిమిడియున్నది. ఇది గుండ్రముగానున్నది. అసూయాపరుడు సగము చూచి అంతయునింతేయనును కాని నిష్పక్షపాతి ఒకప్రక్కచూచి అంతయుగ్రహించును. కాబట్టి సత్యమును కొంచెము కొంచెముగా చూచుటనుంచిది. క్రమక్రమముగా నాత్రోవనేపోయి సున్నను పూర్తిచేయవచ్చును. అట్లుపూర్తి అయినప్పుడే నిష్పక్షపాతము పూర్తియగును అట్టివారు లేకపోలేదు. అనేకమందికలరు. వారు సంఘములో గొప్పమర్యాదను సంపాదించుకొన్నారు, సంపాదించుకొనుచున్నారు. వారు కడుదరిద్రులైననుసరే, కులహీనులైననుసరే ప్రపంచములో సగముమంది వారినిపూజింపకతప్పదు. నేడుమనముపూజించు అవతారపురుషులిట్లు నిష్పక్షపాతమును వహించినవారని వేరుగా వ్రాయనక్కరలేదు. అవతారపురుషులేకాదు, గొప్ప రచయితలుగూడ నిష్పక్షపాతముగలవారే. వారిహృదయపరిమితి ప్రపంచమును దాటియున్నది. వారి యాలోచనలు భూతలముపై మూలమూలకుబోవును గాని తమ్ముగురించి మాత్రముకాదు.

నిష్పక్షపాతములోగూడ నాలుగు భాగము లున్నవి:—

1 న్యాయము, 2 సహనము, 3 నిదానము, 4 జ్ఞానము.

సమానవిలువగలవి ఇచ్చిపుచ్చుకొనుటయే న్యాయము. 'మంచిబేరము తగిలింది' అనిచెప్పుట దొంగతనమువంటిది. అనగా తక్కువగానిచ్చి ఎక్కువగా బుచ్చుకొన్నాడన్నమాట. న్యాయమూర్తి ఎన్నడు ఎక్కువ కాజేయదలంపడు. అతడు తనస్వలాభమును చూచుకొనడు. ఏలయనగా న్యాయముతుదకు అతనికితెచ్చిపెట్టువను ధైర్యమతినికిగలదు. అతనిదే ధర్మము. ధర్మము సనాతనము. సజీవమైనది. సర్వభూతములకు మధుప్రాయము. ధర్మము స్వాభావికము.

బేరమునకు చోటిచ్చువ్యాపారము మంచిదికాదు. సరియైనధరల నిర్ణయించి వస్తువునకుసరిగా ధనము పుచ్చుకొన్న వ్యాపారితప్పక అభివృద్ధిలోనికి రాగలడు. మంచివస్తువులను సరియైనధరకు అమ్ముటవలన విశ్వాసమును సంపాదింపగలడు. ఈవిశ్వాసమునకు విలువయేలేదు. ఒకవ్యాపారి మరియొకవ్యాపారినిపడగొట్ట జూచుట, అతనివ్యాపారమునకే ముప్పుదెచ్చిపెట్టుకొనుటయని తెలిసికొనవలెను. వ్యాపారితన ఖాతాదారులను దగాజేయదలంచుకొన్నచో కొంతకాలమునకు తన విజయమునకు విషముపెట్టినవాడగును.

న్యాయముగా నిచ్చువాడుకూడ ఎక్కువఇచ్చుచున్నట్లు తలంపరాదు. దానిలో ధర్మమును తను ఖిఛా

రింపవలెను. అతడు తక్కువఇచ్చినచో 'పినాసి' యనుపించుకొనును. పీనాసివాని హృదయమెప్పుడును అందోళనలోపడి యుండును. దమ్మిడీఖర్చయిన నేడ్వమొదలిడును. ధనమన్యాయముగా లభించిన ఆనందించును. అతడు బంధుమిత్రాదులనే దొంగల వలెజూచును. ఎవ్వరినినమ్మడు. తన్నుతానేనమ్మ కొనడు. ధనమునిలువచేయును దానిని ముట్టుకొనుట కతని కధికారముండదు. తుదకు 'చీమలు పెట్టిన పుట్టలు పాములకిరువైన' యట్లగును. ఈవిధముగా నేడు నూటికితొంబది జరుగుచున్నవి.

నిష్పక్షపాతమునకు సహనములేక ఓర్మి అనునది ఒక అభరణము. ఏదోఒకవిషయమున ఓర్మియుండుట కాదు, అన్నివిషయములందీ సహనముండవలెను. సహనమెంతయున్నను మానవుడు తన జీవితములో విచిత్రములు చేయగలడు. సహనములేనివానికి సలహాకూడ కఠినముగానుండును. ఇతరుల నవ్వుతన్ను అనుమానసముద్రములో వడవేయును. అతనినిగూర్చినచర్చ అతని మనసునుపీడించును. అతడు సంఘమునకు దూరముగానేయుండును అయినను హృదయమున కష్టితగులుకొనియే యుండును. ప్రపంచమును చూచినకొలది అతని హృదయము తేలికయై ఎండుటాకువలె అనుమానమను సుడిగాలిలో ఎగురుచుండును. ఎప్పుడును నరములబలహీనత, హృద్రోగము లీతనిపీడించును. అట్టివాడు నిగ్రహమునలవాటుచేసికొనవలెను. శక్తియున్నచో అతడు తన సద్గుణముల నభివృద్ధిచేసికొని 'సహనము'ను గూర్చిన గాథలను చదువుచుండవలెను. ఇతరులనుగూర్చి ఆలోచించుచు, వారిమంచికై తాను అవస్థలపాలు కావలెను. అప్పుడే సహనమబ్బును. అభిప్రాయభేధము కలవానితో మాట్లాడునప్పుడు హృదయమును శాంతపరచుకొనవలెను. అభిప్రాయభేధములుండుట సహజము. అదిమనస్సును కదలించును కాని అప్పుడే సహనముండవలెను. అప్పుడే అతని హృదయము విశాలమగును మనస్సు మెరుగుతేరును. తిట్టుట ఉమియుట మొదలగునవి అబ్బుట సులభము- ఇవి గుణమును వెలితిపరచును- మంచియలవరచుకొంటయే కష్టము-

సహనముతో నున్నదియే నిదానము. ఇదిప్రతి మానవున కుండవలసిన సద్గుణము. క్రోధసాగరమును దాటినపిమ్మట ప్రశాంతమను స్వర్గమును బొందుటయే నిదానము. అవస్థలపడి, కష్టములకోర్చి, అనుభవమును సంపాదించినపిదపజయించు సామ్రాజ్యమే నిదానము. నిదానములేనివాడు నిష్పక్షపాతి కాజాలడు. ఉద్రేకము, కపటము, పక్షపాతము ఇవిగదలుచున్నకోప సముద్రమునుండియే వెలువడును. తన్ను దూషించిన మరింత హెచ్చును. నిదానముకలవాడు దూషణ బూషణములలో చిక్కుపడడు. తన్నుతానెట్లు తలంచుకొనునో, ఇతరులగూడనట్లే తలంచును. తనపని ముఖ్యమనుకొన్నచో, ఇతరులపని కూడఅంత ముఖ్యమనుకొనును. సహనముకలవానికి ఆత్మానందమేకాదు, తనశక్తులనిన్నిటిని తనచేతిలో నాడింపగలడు. అతని హృదయమున కామక్రోధాదులన్నియు చల్లబడియుండును. తర్కవితర్కాలు సమానమైయుండును. అతడేపనిని చేసినను చక్కగా శాంతముతో నెరవేర్పగలడు.

నిదానములో నిర్లక్ష్యము జేరిన నంతయు బాడు చేయును. నిదానముసజీవమైనది. నిర్లక్ష్యము నిర్జీవమైనది. నిదానము తన్నుతాజయించుకొన్నది కనుకనే ఇతరములగూడ సులభముగా జయింపగలదు. పనిబట్టినప్పుడే నిదానమున్నచో కొంతవరకు నష్టమే కాని అపజయము మాత్రముకలుగదు. ఇంద్రియనిగ్రహాత నిదానము భాగ్యము కన్న సౌభాగ్యమునుగూర్చునది.

నిష్పక్షపాతమునకు తోడుజ్ఞానము. జ్ఞానమేయతనిబంటు- అతనికవచము- అదియేనితనిని ఆనంద భాగ్యసౌధమునకు పల్లకిలనూరేగించుచు తీసికొని పోవును.

సుజ్ఞాని అతరులకుపయోగముగా నిలువబడును. వారిమంచికొరకు పనిచేయును, అయినను పైతికనియ

మములను విడువడు. జ్ఞానములో మేధాశక్తియు న్నది. ఈశక్తి ప్రపంచములలో ఎంతచిన్నవిషయ మునైన నిగ్రహింపగలదు. పెద్దదిగాయున్నంత మా త్రమున చిన్నవానిని విడువదు. తెలివిగలవాని హృద యము ప్రపంచమువంటిది. అందులోనన్ని విషయ మును వానివానిస్థలములలో అమర్చబడియుండును. జ్ఞానికిబయట సహాయమే అక్కరలేదు. జ్ఞానమను పాషాణముపై ధృఢముగా నిలువబడియుండును. ఇది అతని మనసులలోనుండి వచ్చినదిగనుక అన్ని యు దీనికి తెలిసియేయున్నవి కష్టసుఖముల ననుభ వించి శాంతించి నదిగనుక కష్టసుఖములకు మరల శాంతము సహనము జూపగలదు.

జ్ఞానము మనుష్యునిలో చేరినప్పుడు అతని శక్తి యధికమగును. అతని కంటికొకక్రొత్త ప్రపంచము కనుపించును. అతడు శరియైనమోక్షమును చూచు చునేయుండును. అట్టివాడే మనవేదాంతులు చెప్పు కొను 'జ్ఞాని'

౮

ఆత్మవిశ్వాసము

ఆత్మవిశ్వాసమన్న ఆత్మస్తుతియని మాత్రమర్థముచేసి కొనకుడు. మొదటిదానికేదియు అధమముగా కను పించదు. రెండవదానికేదియు గొప్పగా కనుపింపదు. ప్రతియువకునకు జీవితములో మొదటసంభవించునది ఆత్మ దురభిమానము, ఆత్మస్తుతి. అతనికి తెలియని దానినిగూర్చి ప్రశ్నించినచో తెలియదనుటకు బదులు ఊహించి తెలిసినట్లు మాట్లాడునుకాని మన స్ఫూర్తిగా తెలియదని యొప్పుకొనుట ఆత్మగౌరవ మును గూర్చును. ఆత్మదురభిమాని పిరికివాడు. అతనికి జీవితమన్న భయము. ఈభయములో చేయరానిపనులు చేసి నిందలపాలగును.

—సశేషము.

(కాపీరైటు.)

"బిడ్డలుండియు దేవకి గొడ్డురాలు"

రచయిత:

కె. రామమూర్తి, యల్. యం. ఎ.

కోకిల మధురగానము చేయుచు ప్రకృతి కవికి పని కల్పించుటలో లేక విరహుల నేడ్పించుటలోగాని తనపిల్లల పెంచుకొనుటకు తీరిక చూచుకొనదు. కోకిలబిడ్డ కాకినే తల్లియనుకొని ప్రేమించును. కాని కాకితనగీతమీ క్రొత్తబిడ్డకు బోధింప జూచును. కోకిల కాకియగునా? ఆకంఠము దీనికబ్బునా? కాకులలో చేరినను మాతృస్వాతంత్ర్యగానమే చేయునుగాని దాసత్వమును స్వీకరించునా?

ఆంధ్రమాత తనముద్దుబిడ్డల నరవజాతిలో కలిపి సర్వసమభావము చూపినది. కాని ఈ నాయకుల కేయాచార్యులవారి ప్రసాదము ముట్టినదోగాని కంఠము లేనివారుగా కొందరు కాకికంఠములతో కొందరుతయారైరి. ఆంధ్రమాతకంట తడిపెట్టుచున్నది. ఆంధ్రుడా! ఆపక్షులకున్న మాతృభక్తి నీకు లేకపోయెనా?

కోడిపిల్లలు నిర్భీతితో మేయుచుండును. తల్లి వాటిని సంరక్షించుచుండును. కోడిపుంజు పిల్లలకు మేతచూపి క్రొత్తమేతకై బోవును. ఈతరుణముచూచి, గగనమున విహరించుచు కాలభుజంగమునైన ఎత్తుకొనిపోవు గద్ద వీటిమీదపడును కాని తల్లి వాటిని తన రెక్కల క్రింద అదిమి భీతహృదయమై అరచును. ఇంతలో పుంజు వాటి సంరక్షణకు పరుగిడును. కోడిపుంజు పౌరుషమునుచూచి, గ్రద్ద రెక్కలకు బుద్ధిచెప్పును.

ఆంధ్రుడా! లేచిరమ్ము. నీతల్లి రెక్కల క్రింద దాగుటకు నీకు తావులేనిచో నిన్ను రక్షించువారెవరు? నీతల్లిని చూడుము. ఆమెను కాంచనిచో నీకధోగతి నిశ్చయము సుమా-ఆకోడిపుంజువలె ఏనాథుడైనా నిన్ను రక్షింపగలడు ఆమెనుచూచిననాడే. ఆంధ్రరాష్ట్రము లేనిరోజున నిన్నేపక్షియో తన్నుకొనిపోవును.

ఆంధ్రపుత్రా! నీవు ప్రతిదినమును ఏమహానుభావుని లీలలు తలంచి మహానందము పొందుచుంటివో వాని మాతృభక్తి పరికింపకాదా! శ్రీకృష్ణుడు తనతల్లిని చెరనుండి విడిపించ తలంచియేకదా యశోదయింట పెరిగినది. కాని ఆయమాయకురాలు తానే పుత్రవతినని విర్రవీగినది—నవమాసములు మోసికని తన ప్రేమామృతమును చవిచూపిన మాతృమూర్తిని మరువవశమా భగవంతునికైనా? కర్మభూమియగు భారతదేశమునతప్ప మాతృత్వమునకు ప్రపంచమున గౌరవమే లేదు.— వద్దు అని మొఱపెట్టినను ఆభక్తిపరుడు తన అన్నతో కలసి తనతల్లిని విడుపించి దేవకియే పుత్రవతి అని నిరూపించినాడు. ఆంధ్రసోదరా! నీవాభక్తినిచూపి నీమాతను ఏల సింహాసనాసీనురాలిగా చేయ

రాదు.

వేదసారమునంతను తీసి పంచమ వేదమును సృష్టించిన మేధావి, యింద్రియముల నిగ్రహించిన ధీశాలి అయినప్పటికి తల్లియందుగల భక్తిచే ఆయమ ఇడిన ఆజ్ఞా సిరసావహించినాడుకదా సాత్యవతేయుడు. ఆంధ్రవీరా! నీ వేల వెనుదీయవలెను ఆంధ్ర దేశమున వీరమాతలు కరవైరా? నీతల్లి కన్నీటిని నీవు ఆపలేవా? వాటిని ఆపనిచో నీకు సౌభాగ్యము సున్న సుమా!

ద్రౌపదిని నిండుకొలువులో అవమానము చేసిన దుర్యోధనునివలె, ఆంధ్రమాతను అవమానము చేసిన ఆచార్యులవారు యిప్పుడైనా తన కళ్ళజోడు తీసి నిజనేత్రములతో ఆంధ్రులలో ప్రబలుచున్న అగ్నిని చూచునట్లు చేయుము. నరునకు భీమునితోడై ప్రతిపక్షులను రూపుమాపి ద్రుపదతనయ బాధ వారించినట్లు పట్టాభి, కోటిరెడ్డిన్ని ఆంధ్రమాత అవమానము తొలగింపనున్నారు' కొలువున ఉండియు విదురుడైన వెంకటప్పయ్యగారు, భీష్ముడైన జోగయ్యపంతులుగారు మాట్లాడగల్గియు కలియుగ దుర్యోధనుని వేడిచూపు చేతనో లేక అగ్రజుని యాజ్ఞ చేతనో ఊరకున్నారు.

'దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్యడు' * అన్నసామెత ఆంధ్రుల మొఖాన పూర్తిగా పారినది. ముసోలిని హిట్లర్లు అబిసీనియా ప్రజలకు సభ్యతకొరకే వారిని వసపరచుకున్నామన్నట్లు, రాజనుగారు రాజాజీగార్లు ఆంధ్రులు యింకా అంధులే నంటున్నారు. వీరు మన రాష్ట్రములోనున్న ధనధాన్యములు తినమరిగి ♦ యింతికన్నా ఏమందురు.

ఆంధ్రరాష్ట్ర లక్ష్మి సంకెలు విడువరకును నిద్రపోయిన ప్రతియువకుడును తల్లికి ద్రోహము చేసినవాడే యగును. రాఘవాచారి చంద్రగుప్త నాటకమంటే ప్రతి ఆంధ్రుడు పరువెత్తును అందులో మురప్రభోధము విని రణరంగమున కురికిన చంద్రగుప్తుని మనసార తలంచి ఆతనికున్న మాతృభక్తి అలవరచుకొన్నచో ఆంధ్రులు ధన్యులు కాగలరు. ఆంధ్రులందరు ఏకీభావముతో ఆంధ్రమాతకు అయిదవతనము కల్పింతురుగాక? జై ఆంధ్ర రాష్ట్రమునకు జై !!!

---

* 1919 సం॥ ఇండియాఆక్టు (ఎ) సెక్షను; 1935 సం॥ ఇండియాఆక్టు 290 సెక్షను రాష్ట్ర విభజనకు సమ్మతించినది.

♦ ఆంధ్రరాష్ట్రాదాయము 730 లక్షలు, కర్చు 720 లక్షలు మాత్రమే. ఆంధ్రదేశములోనున్న ఉద్యోగులలో నూటికి నలుబదిమంది అరవవారు కారా?



ధనికుల దౌర్జన్యము సాగుతుందా?

రచయిత :

ఉభయ భాషా ప్రవీణ కె. వి. ఆర్. ఆచార్య

౧

సంస్కారంలేని ముద్దు ముంగురులలో నుండి జలదబ్జాలవంటి నేత్రమీనాల్ని నాచులోని చిఱుచేపల్లాగా కదలిస్తూ, ఆసంధ్యారాగ రక్తిమలో లేమావిగున్ననీడ కూర్చుని 'వరలచ్చి' మగడి శ్యామసుందర విగ్రహంలోని లావణ్యాన్ని పానంచేస్తూన్నది తీరికగా. ఇంతవరకూ పొలంలో కూలిపనిచేసుకొని అలసి సొలసి వచ్చిన రాముడికి ప్రియురాలి ప్రేమార్ద్ర విలోకనాలు ఎంత హాయిని సంతోషాన్ని కలిగిస్తాయో చెప్పశక్యంలేదు. కూలీనాలీ చేసుకొనే సామాన్యపు జాతిలో పుట్టినా ఆదంపతుల అన్యోన్యసౌహార్దం అలా కలసిపోయింది. ఇరవైయెనిమిది వత్సరాల ఎలప్రాయపువాడు మన రాముడు. ఉన్నత జాతుల్లోలాగ పదిహేనేళ్ల వాడికీ 14 ఏళ్ళ 11 నెలల 29 రోజుల పిల్లనీ ముడిపెట్టరు కనుక వరలచ్చి వయస్సు 18 కి మించదు. రాముడి శరీరం చాలా దృఢమయింది. కంచులాగా ఖంగునమోగేంత బిరుసు. అంటే కోమలం కాదేమోనని అనుకోవద్దు. ఆజానుబాహువులూ— చంద్రబింబంలాంటి మొగమూ, తతిమ్మా అవయవ సౌష్టవం చెప్పనక్కరలేదు. అన్నిటికన్నా వరలచ్చి మనసుని దొంగిలించినవి—, అకొందము తుమ్మెద రెక్కల్లాంటి గండుమీసాలు. ఆమీసాలక్రిందుగా ముత్యాల వంటి పలువరుసలో నుండి చిందిపడే జిలుగు నవ్వుల వెన్నెలలకు వరలచ్చి మతీమతీ ముఱిసిపోతూంది. అదీకాక వరలచ్చి గుణగణాల్ని పట్టిచూస్తే ఏమహావంశంలోనో పుట్టవలసిన పిల్ల అనుకోవలసిందే. ఆమె కేవలం తన మగడి శారీర సౌందర్యానికే ముగ్ధురాలయిపోలేదు. ఆంతరిక ప్రేమనూ, ఆత్మ సౌందర్యాన్నిగూడా ఒకపిసరు గుర్తించిందనుకొంటాను. కనుకనే దానికి మగడంటే అంత ప్రేమ. అత్తా మామా ఎవరూలేరు గాన కొత్తగా కాపురానికొచ్చినప్పటికీ ఇద్దరి మధ్యా సిగ్గుతెరలు చిఱిగిపోయి, ఎడారిలోని రోడ్డులా నిరవరోధంగాఉంది వాళ్ళసింగారం.

ఇన్ని లక్షణాలు కుదిరినప్పటికీ దరిద్రదేవత వాళ్ళనెత్తిన తాండవిస్తూనే ఉంది మొదటనుండీ. వరలచ్చి పుట్టింటివాళ్లు బీదలైనా అత్తవారైనా కాస్త తినా గుడవా ఉన్నవాళ్లు దొరక్కూడదూ? పాపం ఆదరిద్ర పెద్దమ్మ కదీలేదు. అలాంటి భాగ్యమేఉంటే చెట్టుకిందఉండే కర్మమెందుకు ?

పగలు వళ్లుదంచి సంపాదించిన నూకలుంటే ఆపూటకు కాచుకొని తాగారు. ఇక నిత్యజీవనంలో మగడు ఆ సాములవద్ద కూలిచేసుకొని డబ్బులో గింజలో, సంపాదిస్తాడు. వర

లచ్చి వడ్లదంపుకువెళ్ళి రోజుకొక తవ్వెడు నూకలు తెస్తుంది. ఆనూకలతో ఒకపూట, కాలక్షేపం జరిగిపోతూంది. పోగా మిగతా సగం వెనకవేసుకొంటున్నారు పిల్లో బీరకాయోనని.

ఇద్దఱూ ఒకేతావుకు కూలికి వెళ్దామంటే ఆకాలంలో అలాంటి వసతి కుదిరింది కాదు పాపం. ఇరువదినాలుగు గంటలూ తని వితీరకుండా ఒకొళ్లెదుటొకళ్లుండాలని వాళ్ళ కోరిక. కాని దౌర్భాగ్యపు దరిద్రదేవత దీన్నెలా సహిస్తుంది ? పోని నెలకొకరోజన్నా కూలికెళ్ళకుండా ఉందామంటే, ఒంట్లో ఓపికున్నరోజుల్లో ఆలాచెయ్యడం ఉచితమని తోచలా. సరే పాపం ఏంచేస్తారు ? అలాగే కాలం వెళ్ళదీస్తున్నారు. అవి వేసవికాలం రోజులుకనుక చినుకూచి తడీ భయంలేకుండా ఆచెట్టుక్రిందే రేణ్నెల్లపాటు కళ్లుమూసుకోవాలనుకొన్నారా దంపతులు. లేకపోతే ఊళ్లో ఏ ఆసమిచావడిలోనైనా కాస్త చోటు దొరక్కపొయ్యేదిగాదు అదీకాక వీళ్లు దక్షిణాదినుండి అప్పుడే రావడంచేతగూడా అలాంటి వసతికై రాముడు ప్రయత్నించలేదు. రాముడు మాటమాత్రమన్నా అంటే ఎవరైనా పోనీ వాణ్ణిచూచి కాకపోయినా వరలచ్చి మొగాన్నన్నా చూచి కాస్తజాగా చూపించేవాళ్లే.

౨

ఒకనాటి పున్నమరాత్రిఅది. గ్రీష్మచంద్రుడు తెల్లనిమబ్బు పరుపుమీదపడుకొని, జగత్కారాన్ని వెండితీగెల పంజరంలోబెట్టి వినోదిస్తున్నాడు. గాలితెమ్మెరలు అప్పుడప్పుడే దోరగాపండుతూ ఉన్నమామిడిపండ్ల సౌగంధ్యాన్ని మోసుకొచ్చి బేరమాడుతున్నవి. ప్రకృతి నీరవంఅయిఉన్నది. కొలది కాలంక్రిందే పిల్లలుగా తయారైన తమసంతానాన్ని కాపాడుకోవడానికి కాబోలు అపుడప్పుడు మెల్లమెల్లగా పక్షులుమటుకు మధురరుతాల్ని చేస్తున్నవి. ఇలాఉన్నా వరలచ్చికీ రాముడికీ ఇంకాప్రొద్దుగూకలా. ఎవేవోనవ ప్రణయరాగాల్ని ఆలపిస్తుంది ఆమిధునం ఆశాంతయామినిలో. నీచకులంకులంలో నైచ్యమేమిటి గుణంలోగాని ఎలాపుట్టి ఎలాపెరిగినా, అలగా జాతివాళ్లందరివలే తగవులాడటంమటుకు వాళ్లచరిత్రలో లేనేలేదు. ఈ అనుకొలదాం పత్యంనాకు ఏదోఉన్నత జాతులమని చెప్పుకొనేవాళ్లల్లోగూడా కనపడలా నిజానికి.

వరలచ్చి మరగాళ్ళతోకూచుని మగడికాళ్లు పిసుకుతూఉంది. ఏవేవో ఊహాడోలికల్లో ఊపుతున్నాడు రాముడు వరలచ్చిని. ఇట్లాఉండగా వేడినీటిచుక్కలురెండు రాముడికాళ్ళమీద కాగినచమురు బొట్లులాపడ్డవి. హద్దులేనివలపు సముద్రలో ముగ్ధయానం చేసెటప్పుడిదేమిటా, అని వాడిగుండెపగిలిపోయింది. దిగ్గునలేచాడు. వరలచ్చిని కౌగిలిలోకితీసికొని తనగుండెలమీద ఆబిడ్డమొగాన్ని అణచిపెట్టి ముంగుర్లుసవరిస్తూ 'ఎందుకే ఏడుస్తావని' రుద్ధకంఠంతో అడిగాడు.

'నాకూ నీకూదూరం అయ్యేరోజులొచ్చినయి. అయినా నాబ్రతుకునుగూర్చి నేనేడవడంలేదు. నారెండో ప్రాణంలాగాఉన్న నీకష్టాలకై ఏడుస్తున్నాను.'

'ఎంటటా మాట్టాడుతున్నావు. ఇందాకణ్ణుంచీ ఉన్నసంతోసం. ప్రేమా, ఏమయిపోయింది? ఇంతలో నేనన్ను ఏదోలోకంలో నెట్టేశావు. అసలేంటోచెప్పు ! ముందుగానే నామీద పిడుగుబడేస్తే చచ్చిపోనూ? ఏంటోచెప్పు' 'మొన్న నిన్నుకూలికి దీసుకపో

మెనే- ఆకాపాయన, ఇవ్వాళ జాంపాదేల ఖొచ్చి ఏంటోమాటలడిగాడు. నీవేమో ఆయన చావడిలోఉంటావని అడిగావట. ఆయనమాటల్లో నాకుఅనుమానం కనపడుతూ ఉంది. నేను అందరి- కూలిపడుచుల్లాగ చలాకీకి, ఎగతాళికి, మనిషినిగాను మనఊళ్లో 'రామాయణం' చదివి చెప్పేటప్పుడు సీతమ్మా రికష్టాలువిన్నాను. అప్పుడునుండి నాశిలిపితనం, అదిపోయి మారిపోయాను. నీవంటే నామనసు ఎలాఅయిపోతుందో చెప్పటానికి మాటలు తెలియవు. ఇలాంటియి అన్నీ నాకు దేముడుకూరుస్తున్నాడు.' 'పిచ్చిదానా! ఈమాత్రానికే భయంఎందుకు? ఎచ్చుతుగ్గోస్తే ఊరేఉంది పెద్దమనుషులే ఉన్నారు. ఇంత పిరికిగుండె దానివనే మొన్నమీయమ్మ కూడా చెప్పింది. నీకేంబయంలేదు. ధైర్యంగాఉండు. శాస్తతోలకరించి వానాకాలం ఒస్తే ఇద్దరమూకలిసే కూలికివెడదాము. అందాక నీవువడ్లదంపుకు వెళ్ళనేవొద్దులే'

'ఆయన చివరికి రేపుమాయింట్లో వడ్లు దంచాలి రమ్మనిపిల్చాడు. నాకు కులాసాలేదు రానన్నాను. దౌర్జన్యంగారాకపోతే చూద్దాంగా అంటూవెళ్లాడు రేపుమధ్యాన్నం వడ్లుదంచాలంటూ'

'నీకేంభయంలేదు. రానను.'

3

మఱునాడు రాముడు కూలికెళ్లాడేకాని వాడి ప్రాణంఅంతా పెళ్లాంమీదే ఉన్నది. నిన్నటి కాపుతలకాయ ఏం అపకారంచేస్తుందోనని వాడిమనసు భయాకులం అయిపోయింది. 8 గంటలకు కూలిలో ప్రవేశించాడు రెండుగంటలసేపు మట్టుకు ఆసామిపనిచేశాడు అటుతర్వాత యజమానుడిదగ్గిరకు వెళ్ళి. అయ్యా! నాకు కులాసగాలేదు. దాన్నిలెక్కచేయకుండా డబ్బులమీద ఆసచొప్పున వొచ్చాను బుద్ధితక్కువయి. సెలవిప్పిస్తే వెళ్ళిపోతాను, అని విన్నవించుకున్నాడు. కాని లాభంలేకపోయింది. మనసాములు కూలివాళ్ళమీదచూపే సహజ దౌర్జన్యంతో ఆయన ససేమిరా అన్నాడు. రాముడు మనసు ముందుకు పరుగెత్తుతుంది. 'పెబూ నేనుండనండీ' అని దోవచూచుకో మొదలుపెట్టాడు. ఆసామి నష్టేట ముంచుతావా అంటూ వెంట పరుగెత్త ప్రారంభించాడు. రాముడు చిక్కలేదు. రైతు ప్రక్కగావచ్చి రాముడి కాళ్ళకు సూటిగా లావాంటి కఱ్ఱ గిరాటు పెట్టాడు. అది వాడి మోకాళ్ళక్రింద తగిలి చాలా బాధపెట్టింది. అట్లాగే ముందుకు లాగుతూన్న అనురాగ శృంఖలాలబలంవల్ల పరుగెత్తుకపోయాడు చెట్టుదగ్గరకు రాముడు.

ఇంతలో అనుకున్నంతపని జరుగుతూనే ఉంది. ఇక్కడ. వరలచ్చిమీద కాపాయన దౌర్జన్యం చూపుతున్నాడు. రాముడు వచ్చి వ్రాలాడు. వరలచ్చికి ధైర్యంఒచ్చింది. వెనుకనుండి తరుముతూఉన్న రైతుకూడా విచ్చేసి పోట్లాడ బూనుకొన్నాడు పాపం. ఈ స్థితిలో ఆపేదదంపతుల గతి ఎలాఉంటుందో ఏంచెప్పను. కొడ్తారేమో ఆసాములని దడిసి అయ్యా! మీఊరికీ మీకూ దణ్ణాలు. మమ్మల్ని వదిలిపెట్టండిబాబూ! అంటూ వరలచ్చిని చంకనేసుకొని రాముడు పిక్కబలం చూపేడు. వీళ్ళింక ఏంచేస్తారు ? తమదౌర్జన్యం సాగలేదని వాళ్ళ నీతివిశేషానైనా గమనించకుండా గృహాభిముఖులైనారు. వరలచ్చికీ రాముడికీ వాళ్ళ గుణగణాలే వేఱుచోట తావుచూపినవని తరువాత తెలిసింది.

కలియుగ దక్షయజ్ఞమా?

అవి దేవతలరోజులు ఇవి మనరోజులు. పైనున్నది స్వర్గలోకం- ఇది మర్త్యలోకం. ఆచారవ్యవహారాలు వాళ్ళకు మనకూ ఒక్కటే. వాళ్ళకూ యుద్ధాలు, వివాహాలు, అనాచారాలు సాగినాయి మనకూ సాగుతున్నాయి. ఎట్లాఅయినా వాళ్ళు దేవతలు కాకపోలేదు. మనము వాళ్ళశిష్యులము కాకపోలేదు.

బ్రహ్మగారు బ్రహ్మాండమైన కొలువుతీర్చారు. పదునాలుగులోకాలజనం విరగబడ్డారు. జనీవాలోకూడ అట్లాగే దర్బారుజరిగింది. బ్రహ్మకొలువులోనికి దక్షుడుప్రవేశించెను. జనీవాసభలోనికి ముసోలినీప్రవేశించెను. ఇద్దరిది ఒక్కటేవాదము. దక్షునియల్లుడు శివుడు. శాంతమూ వరించియున్నది. అందలకే నిగర్వచూడామణియగు దక్షుని గౌరవింపలేదు. ఇదియే సామ్రాజ్యవాదియగు మన ముసోలినికిగూడజరిగినది. జనీవాశాంతమితనికి నచ్చలేదు.

వీరలుభయులు సభ వెడలి బయటపడి యజ్ఞములు ప్రారంభించారు. అదివైదికయజ్ఞము. ఇది నరమేధయజ్ఞము. ఇద్దరకు ఒక్కటేవాంఛాఫలము. ఈ నరమేధయజ్ఞమున ముసోలినికి యర్ధాంగి హిట్లరు-ఫ్రాంకోజపానురాజులు గురువులు, వీరిద్దరు అగ్నిగుండమును ప్రజ్వరిల్లచేశారు. కవచాలు వగైరాలు ధరించి మంత్రఫఠనప్రారంభించారు. మొదట జరుగవలసిన విఘ్నేశ్వరపూజ. ఈపూజానంతరము 'అబిసీనియా' ను నైవేద్యం సమర్పయామి అన్నారు.

దీనితరువాత జరిగేదిమహాయజ్ఞము. నవగ్రహాలను 'ఆవాహయామి' అన్నారు. వచ్చిననవగ్రహాలలో సూర్యస్థానం ఈజిప్టుపుచ్చుకుంది. చంద్రస్థానం ఆస్ట్రియాపుచ్చుకుంది- గురుడు ఆరేబియాఅయినాడు- శుక్రుడుపెద్దమనిషి- శనిగాడు ఇంగ్లండు- కుజుడుపోర్చుగల్ అయినారు- బుధుడుజుగొస్లేవియాలో ప్రవేశించాడు- రాహుకేతువులు ఆరాస్టఫారీతోకలసి దీనిని ద్రిగమింటానికి చూస్తూరాలేదు. వచ్చినవారికి అక్కడ దక్షుడు అర్ఘ్యపాద్యములు యిచ్చాడు యిక్కడ విషవాయువునుండి రక్షించుకొనుటకు సంచులు యిస్తున్నారు. యజ్ఞఘూటంగా సాగుచున్నది దక్షయజ్ఞనలో కిన్నరగానము. యిక్కడ విమానవురొద దిశలుమారు మ్రోగునట్లు వినబడుతోంది. ఇంగ్లీషుసిద్ధాంతిగారు ఫ్రాంసు ఘనాపాటిగారు పనసలు ప్రారంభించారు. పనసలంటే నాన్ ఇంటరేన్ షన్ అనీ, శాంక్షనులనీ వాలంటీయరులను వెనుకకుపిలుమని ఇంకేవో డిప్లొమాటిక్ పనసలుచదువుతూ సుముహూర్తంలో దీవించారు. అగ్రతాంబూలమే మన సిద్ధాంతిగారికోరిక, అంతేగాని యజ్ఞంలోని లోటుపాటులతో వారికిపనిలేదు.

సహస్రనామాష్టోత్తరశతంచదివి యజ్ఞపశువును అక్షింతలబాంబులతోటి, నిప్పువ్వులతోను విషవాయువు ధూపముతోను పూజచేసిరి. ఇప్పుడు తేబడిన యజ్ఞపశువులుచైనా, స్పెయిన్ పాలస్టీనులు మూడు. వీటిని విషవాయువులతో చెలరేగుతున్న యజ్ఞగుండము ముందరకట్టిరి. ఈహడావడికి 'బేవురుమని' అన్నాయి. దక్షయజ్ఞములోనికి శివునిభార్య సతిపిలువని పేరంటముగా వచ్చినట్లు లీగుకూడవచ్చింది. ఇద్దరకును ఒకటేగతి పట్టినది. కాని భారతావనియొక్క శాంతదృక్కులు ఆలీగును పరిభవానలము నుండి తప్పించజాలినవి కావు. యింతకు కాలగతి ఎవరుతప్పింపగలరు. సతిమరణవార్తవిని శివునకమిత కోపమువచ్చి భగ్గున మూడవకన్ను తెరచి వీరభద్రునిసృజించి ఆ యజ్ఞమును ధ్వంసముచేయమని పంపెను. ఇచ్చట అమెరికారాష్ట్యాలు కోపముచే మండిపడుచు 'వీరులను' సృష్టించియజ్ఞము నాశనముచేయుటకై పంచున్నారు. కాలగర్భములో ఏమియున్నదో? వీరభద్రుని వేడితి దక్షనియజ్ఞవాటిక వణకినది, యీ వీరులకు ప్రపంచము వణకుచున్నది. యీసందు చూచుకొని యజ్ఞవసువు యూపస్థంభము నుండి విడిపించుకొని. బెబ్బులివలె అతిధులను మింగుచున్నది.

తుదకిది దక్షునియజ్ఞమువలె అంతమొందునా !

—'నారదుడు.'

పరివర్తనము

రచయిత :

ఏ. శేషాచలపతి, బి. ఏ.

౧

మోహనరావు విషయావినోది. ఎట్టి సంసారినైనా కుమ్మరపురుగల్లే దొలిచేయగల దిట్టరి. పేరెన్నికగన్న కుటుంబమున జనించినవాడే అయినను దుర్గుణ మాతనికి ఉగ్గుపాలతోనే కలిగినది. రత్నాకరమున నత్తగుల్ల పుట్టినది. తులసివనములో గంజాయిమొలక మొలచినది. మోహనరావుతండ్రి నారాయణరావు. ఉన్నతోద్యోగము జేసి ధనము దోసిళ్లాదిగ గణించాడు. పిల్లికేనా బిచ్చంపెట్టని పినాసి. వయస్సులోనున్న మోహనుడికి దమ్మిడికూడా అందనీయడు. లంజతనముతో దొంగతనము అంటియేయుండును. మురికి గుంటతో వాసనయుండదా ? సిగరెట్లకొరకు అమ్మమ్మ వత్తులపెట్టిలోని డబ్బులు గైరుహాజరు. ఆమె యిల్లంతా చెడమడ వెదికినా లాభంలేదు. ఇంటిదొంగ నీశ్వరుడైనా పట్టలేడు. చిలికి చిలికి గాలివాన యగుట సహజము కదా! పదునారు వత్సరముల ప్రాయమున విఘ్నేశ్వరపూజ చేసినాడు జారత్వమునకు. పందొమ్మిది వర్షములవాడగునాటికి ఆరితేరి మబ్బువిడచిన సూర్యుడువలె మొగుణ్ణివిడచిన ముండలాగున సిగ్గువిడచినాడు.

౨

సుబ్బారావు పంతులు నెల్లూరునందు న్యాయమూర్తి. న్యాయవిషయములందు అతడు అద్భుత ప్రజ్ఞావంతుడు. అతడు అవతారము దాల్చిన దర్మదేవత. అందుచే నాతనికీర్తి వెన్నెలవలె మంచిగంధపు చెట్టువలె దిశలు మారుమ్రోగుచున్నది

సుశీల అతని ఏకైకపుత్రిక. చక్కని చుక్క విద్యావతి విశేషించి గుణవతి. లుబ్ధాగ్రేసర చక్రవర్తి తనధనమునకు మూపుజాగ్రత్తకంటే నీమె తనమానధనమున గంటెలో వత్తిడుకొని రక్షించుకొనును. ఏకపుత్రిక యగుటచే పూవులలోపెట్టి పెంచిరి. ధనపిశాచ మావహించిన తల్లి యీమెపాలిటి జేష్టాదేవత కాబోలును! ధనవంతున కీయవలెనని ఆమెతల్లి నరసమ్మకు కోరిక దర్జాగల విద్యాధికున కియ్యవలెనని రావుగారి యిచ్ఛ. ఉన్నసంబంధాలన్నీ స్థనశల్యపరీక్ష చేసినారు. ఒకటి నచ్చలా. ఎక్కడలేకపోతే అక్కమగడే దిక్కన్నట్లు తుదకు మెరకవీధులోనున్న మోహనరావుకే స్థిరపరచారు. సరిగల కొంపమరి. నారాయణరావు దగ్గర లక్షరూపాయలు నగదుకలదు. మోహనుడు మొద్దయితేనేమి? లక్ష్మీ సరస్వతులకు ఒక్కచో ఎట్లు పొసగును. అది గగన కుసుమమేగదా! విద్యావతి గుణవతి సౌందర్యవతియగు సుశీల శుంఠాగ్రేసర చక్రవర్తి జారశిఖామణి నాభాగ్యదామోదరుడగు మోహనునకిచ్చుట

కాకిముక్కున దొండపండు గట్టుటయే. పెళ్ళి పెళపెళలాడింది. సుశీలకు పదివేలరూపాయల నగలుపెట్టారు. నరసమ్మమొఖం చాటంతఅయింది. భోగంమేళం, తిరుచునాపల్లి సన్నాయిమేళం, యింకా ఎన్నో అవన్నీ తలిస్తే తలనొప్పి. వివాహం శాంతంగా పూర్తి అయింది.

3

అదుపాజ్ఞలలో లేనివారక్కఱకు రారనుట లోకవిదితమే. అమావాస్యనాడు రాజంతరించినట్లు హఠాత్తుగా మన నారాయణరావు మాయమయ్యాడు. మోహనరావు నోము ఫలించింది. లక్షరూపాయల కధికారి. ఆంబోతువలె అతనిస్వేచ్ఛ హెచ్చింది. అతనిపని మూడుపూవు లారుకాయలైంది. పట్టపగ్గంలేకపోయినై. ధనముతో మదము తామర తంపరైంది. అసలే కోతి కొబ్బరికాయ దొరికితే చెప్పాలా! ఉన్నతోద్యోగము జేసి రైతులచేతులనుండి రక్తపుబొట్లువలె లంకించి పుణికి కుదువబెట్టిన నారాయణరావు ధనం హారతికర్పూరంలా హరించిపోయింది. ఆధనమిప్పుడు భోగము రంగసాని కంఠములో జాలరుగొలుసుగాను శ్రీహరి మొలకు వడ్డాణముగాను మారిపోయింది. ఆహా! లక్ష్మి చలచిత్తకదా! చలపాదులలో మిక్కిలి జలపాదియైన సమీరుని కంటె లచ్చి చలపాది కదా! ఎన్నడు ఎట్టిగతి కలుగునో ఎవరికెరుక ?

ఆకలి రుచిఎరుగదు. నిద్రసుఖమెరుగదు. చిడుము సిగ్గెరుగదు. మోహము గుడ్డిది. లేమిదోషమెఱుంగదు. అంధకారము మాడ్కి దారిద్ర్యము సకల దుష్కార్యములకు మూలకందము. యీపరివర్తనము మోహనరావును గజదొంగగాచేసింది. కాని సుబ్బారావు ఎప్పటికప్పుడే నీతిమార్గములు నూరిపోయుచుండెను. అవి చెవిటివాని ముదుంశంఖమూదినట్లైనది. వాని వాక్కు సముద్రమధుబిందువైనది. నిర్భాగ్యుని బాగుచేయువారు కలరా? సత్వరసాగరసంగమ సముత్సాహయగు స్రవంతిదారుణ వేగమునరికట్టగలవారెవరు?

ఆశాపాశము దీర్ఘమైనది. అట్టిపాశమే మనమోహనరావును బంధించినది. అదేవానిని తోడైనలేకుండ ఒంటరిగా ఆపేరయ్యయింట ప్రవేశించి తస్కరింపుమని ప్రోత్సహించినది. దొంగకి తోడెవరువస్తారు! అది అమావాస్య చీకటి నక్షత్రాలు మినుకుమినుకు మంటున్నాయి వేసంకాలమగట చేవకాబోలు ప్రజలంతా పెరటిదొడ్లలోను వీధుల్లోను గాఢంగా నిద్రపోతున్నారు. మోహనరావు నెమ్మదిగా పెరటిగోడదాటాడు. గాఢంగా నిద్రపోత్తున్నారు వీరమ్మ పేరయ్యను. తీన్నమీదలాంతరుమాత్రం ఊపిరిపోయేవాడల్లేఉంది. వీరమ్మతలక్రిందఉన్న యింటితాళాలు లంకించుకున్నాడు యిల్లాంతావెతకి, యినపపెట్టితెరిచూడు. దొరికినకాడికి లంకించుకొని వీధితలుపుతెరిచి కాళ్లకు బుద్ధిచెప్పాడు.

సమీరుడు మందగమనము చేయుచున్నాడు. నిశాకాంతను నిర్మూలింప కాలపురుషుడు పదునుపెట్టిన గండ్రగొడ్డలాయనట్లు తూర్పున బాలార్కుడు పొడసూపినాడు. చీకటితోపాటు మమ్ముకూడా నశింపచేయవద్దు అనట్లు కాకులు కాకారవము చేయుచున్నవి.

ఆసమయములో నెల్లూరుపుర వీధులలో పేర్యయ్యయింట్లో దొంగలుపడ్డవిషయం జల

తైలబిందువై పాకిపోయింది. శాంతిస్థాపకులు వేయికళ్లతో చూచారు. తేలింది దొంగ మోహనరావని. రక్షకభటాధికారి న్యాయమూర్తి ఎదుట పెట్టెను. మిన్నువిరిగి మీదపడినట్లైంది సుబ్బారావుకి యిటుఏకపుత్రిక అటు ధర్మమము గుండెచెరువైనది. నేరముతీసివేసికొన్నచో నాలుగువేలుయిచ్చెదనని పేరయ్యకు కబురుపంపెను. అతడు ఆదిలో మెత్తబడినాడు కాని భార్యనూతిలో నోగోతిలో నోదిగుతానంటే 'ఊ' అన లేకపోయాడు. అల్లారుముద్దుగ పెంచిన కూతునికై ఆచంద్రతారార్కమగు కీర్తిధనము వదలుకొనరాదని న్యాయముకంటే తనకెవ్వరు అప్తులు లేరని నిశ్చయించుకొని తీర్పుచవికకుబోయెను. పంతులు న్యాయప్రియత్వ మీనేరములో దెల్లమగునని ప్రజలనుకొనిరి. ఇసుక వేసిన రాలకుండ జనము కిటకిటలాడుతు మూగిరి. రచ్చబండపై పెద్దలు కూర్చుండిరి. నేరవిచారణ ప్రారంభించిరి. సాక్ష్యము పూర్తి అయినది. నీవేమైనా చెప్పుకొందువా అని రావు జామాతనుప్రశ్నించెను. మోహనరావుకి గుండెలో రైళ్లు పరుగెత్తినై. మెఱుపులాగు సుశీల దివ్యమంగళ విగ్రహము నేత్రములకు కనుపించింది. వాని దుర్గుణములు దగ్ధమైనవి పశ్చాత్తాపముచే హృదయము బరువెక్కినది. మాట్లాడ నోరురాలేదు. సభ అంతయు నిశ్శబ్దముగానుండెను, చీమ చిటుక్కుమనుటలేదు. జేగురుముద్దవలె ఎఱ్ఱబారిన మొగముతో ఎఱ్ఱబారిన కండోయితో న్యాయమూర్తి లేచి ముక్కుమొగము చూడక — 'నీకు అయిదుసంవత్సరములు ఖైదువిధించితిని' అని తీరుపుచేసెను. మరుగొమ్మ విరిగిన మడుగు నీరులా సదస్యులు చలించిపోయిరి. న్యాయమూర్తిని వేయినోళ్ళ పొగడిరి ప్రజలు.

౪

విద్యావతిఅయ్యు స్వేచ్ఛాపరురాలు కాలేకపోయినది. సుశీల మానమనే పంజరములో పడిన దీకీరము. దానిలోనే మాధుర్యమున్నదని ఆమెవాదం. కామ తృప్తికొరకు మానమువిడుట ఆమెకు హేయమనిపించినది.

* * *

బంధుగులింట వివాహమునకు వెళ్ళి సుశీల అప్పుడే అరుదెంచెను. గుమ్మములో గాలుంచుట తోడనే మబ్బులేని చిచ్చఱపిడుగువంటి ఈ ఘోరవార్త నెవరో ఆమెచెవులవేసిరి. ఆమె అటనే మూర్ఛాపరవశురాలైనది. ఆత్మహత్య చేసికొనుట ధీరత్వము కాదనుకొన్నది.

కష్టసుఖములు కావడికుండలనుకొన్నది. తనవిద్య తనగుణము ఒకని బాగుచేయగలిగిననాడే ఆమె ధన్యురాలనుకొన్నది. ఆఅయిదు సంవత్సరములు ఆమె ఏకాగ్రత వృద్ధిచేసుకొన్నది. వజ్రమును సానపట్టినట్లు అయినది. ఆమె సంఘమును ఉద్ధరించినది. గిఱ్ఱున అయిదు సంవత్సరములు గడచినవి మోహనరావు యీ అయిదు సంవత్సరములలో అయిదు పుటములుపెట్టిన బంగారములా తయారయాడు. అతనికి గడచిన జీవితము అమావాస్యలాగనిపించింది. నేడు సుశీల పాదముల వ్రాలాడు అసద్గుణరాశి వానికి ఆ అమృతకరుని చూపినది-యిట్టి క్షమాదేవతలు భారతదేశమున కలుగుటకు ఈ భారతావని ఏమినోము నోచినదో కదా!

ఏకోదరులు

రచయిత:

బొడ్డు బాపిరాజు

౧

కుండెడు పాలలో చల్లచుక్కలాగా పండువంటి ఆ పెద్దసంసారంలో వచ్చిపడ్డది చుక్కి. చుక్కి బస్తీలో పుట్టిపెరిగిన మొక్క. రాజిగాడి మనసు చుక్కని చూచేటప్పటికి మెరమెర లాడింది. కాపుల సిఫార్సులమీద, కరణాల పలుకుబడిమీద చుక్కని చేజిక్కించుకో గలిగాడు రాజిగాడు. చుక్కి క్రొత్తగా కాపురానికి వచ్చి నెలరోజులైనా సరిగా కాలేదు. కట్టే కోకతీరులో, తొడిగిన జంపర్ సౌరులో, బస్తీనాజూకు చూపింది పల్లెపడుచులకు. ముఖాన పులిమిన మెరుగుకూ, బన్నాముడిలో పెట్టిన యినుప తీగెలకూ, తలకొక పెడగాదిద్దిన కొమ్ముబ్రోచికీ రాజిగాడు పూర్తిగా చిత్తయిపోయాడు.

రాజిగాడన్న కొండడు. కొండడంటే పెద్దరైతులకు మంచి అభిమానం. అనవసరంగా వొకరి జోలికీ సొంటికీ పోయేవాడుకాడు. కరణం రామయ్యగారి పొలాలు కవులుకు తీసుకున్నాడు. పిల్లా జెల్లా అంతాకష్టపడి పాలు పొడుగునా నౌకరీచేస్తే భూదేవివితల్లి కరుణించి మిగిల్చే యేరెండుపుట్ల గింజలతోనో సంసారం నిర్విచారంగా సాగిపోతూవుంది. అన్నిటికంటే కొండడి దగ్గరవున్న సుగుణం ఆదాయాన్ని మించి వ్యయంచేయకపోవడమే. అతనికి సెంటుపొలం లేకపోయినా దమ్మిడీ ఋణంలేదు. ఆదంపతులు కష్టపడి గడించి కూడబెట్టిన సంపత్తు యిద్దరు మగబిడ్డలు, ముగ్గురు ఆడపిల్లలు. అదేవారి నిత్యవర్ధకమైన సంపద.

రాజిగాడన్నగీచిన గీటు దాటడు. తండ్రి ముఖమేచూడ నోచుకోని రాజిగాడికి అన్నే తండ్రి అయ్యాడు. చిన్నతనంనుంచి వొక్కసారైనా కొట్టడం మాటటుంచి తిట్టికూడా యెరుగడు. అతని చేతుల్తో యెత్తుకొని పెంచాడు. ఇప్పటికిన్నీ తమ్ముడంటే ప్రాణం విడుస్తాడు కొండడు. అటు చూచినా కొండడికున్న ప్రేమకు రాజిగాడి భయభక్తులేమాత్రమూ తీసిపోవు. అన్నా, వదినాఅంటే అతనికంత గౌరవం. చేయమంటం తడవుగాయెంత పనైనా చేసి తీరవలసిందే. వదినైనా కన్నతల్లికంటే కూడా యెక్కువగా దయతో చూచే దతనంటే.

రాజిగాడు చిన్నప్పటినుంచీ వొడలు దాచుకోవడం నేర్చుకోలేదు. అన్న తరిబీయత్ క్రింద గట్టి పడ్డాడు. నూనూగు మీసాలతో పాటు చుక్కికూడా యింటికి వచ్చింది. అప్పటివరకు అన్నదమ్ముల కష్టం రెండు వందలు

చుక్క మెళ్లో పట్టెడా నాను రూపంగా మిలమిల మెరిసినై. తమ్ముడి కోరిక కుదిరించాలని వివాహానికి కొండడు పడ్డ శ్రమ రాజిగాడి భక్తిని ఋబ్బడిచేసింది. రెండు కుటుంబాలూ పొరపుల్లేకుండా సుఖంగానున్నవి.

చుక్కకి ఆ నిండింట్లో సరిపడలేదు. తన షోకులకూ ఠీకులకూ సాగివచ్చే ఇల్లు కాదు. ఆ కొంపలో నాజూకుతనానికీ సోమరితనానికి చోటులేదు. మూడు ప్రొద్దులా చెమటోడ్చి పనిచెయ్యాలి. తీరికకు కాలం ప్రత్యేకింపబడలేదు. కరణం గారికి నిత్యం యే చెంగలి గడ్డో చెక్కుకొని వొకమోపు వెయ్యాలి. నిత్యం పొలంలోకి మిట్టమధ్యాహ్నం తూము గంపలో కూడుపెట్టుకొని వెళ్లాలి. చిరు చీకటితో లేవాలి. ఊరంతా మాటుమణిగినాక పడుకోవాలి. ఈ పనుల్తో ఆపిల్ల గుండె బేజారయింది. తన మెరుగు పవుడర్లకూ తనబర్రాముడి ఫేషన్‌కూ తన కాలి పాంజేబు పట్టీలకు అనువైన కొంపకాదు. తన కన్నిటికీ వీలైనరాజ్యం వేరే వొకటి స్థాపించాలి. దానికి రాణీ తాను.

౨

ఆయేడు కాలం చాలా సజావుగావుంది. కోణామణికి మంచి రాలుబడీ రాలింది. ఎకరం ముప్పందుంలుకూడా అయితే కావచ్చు. పది తూము లెక్కవగానే మిగలవచ్చని అన్నదమ్ము లంచనా వేసుకొన్నారు. పెళ్ళికి చేసిన చిల్లర చిల్లర అప్పులన్నీ దేవుడు మేలుచేస్తే యీ సల్తో చుప్తా కావచ్చునని ఆ రెండు హృదయాలూ కూడా బలుక్కొన్నవి.

ఒకనాడైనప్పటికీ చిర్రున చీది యెరుగని కొండడికి జబ్బుచేసింది. రాజిగాడు అన్నగారి విషయంలో తగనిశ్రద్ధ చూపించేవాడు రోజూ చీకటి మొగాన బయలుదేరి అక్కడకు కోసెడు దూరానవున్న వైద్యునియింటికి వెళ్ళి ముందుగా మందు తెచ్చేవాడు. ఇంతవరకూ పనుల్లో భాగంపంచుకొనే సవతి భర్తసుస్తీ వలన ఆపనులు చూడడంవల్ల పనంతా చుక్కమీదకు విరుచుకొని పడ్డది. భర్త అన్నకు చేసేసేవ చూస్తూవుంటే కళ్ళల్లో నలుసులు పడ్డ చుక్కకి యీ భారం మరీభారమైంది. పిల్లల అదృష్టాన భార్యపుస్తె బలాన్న కొండడు కొంచెంకొంచెం తేరుకొంటున్నాడు. కొండడు తేరుకొంటూవున్న కొద్దీ చుక్క హృదయంలో యేదోవొక ఆవేదన పేరుకొంటూవుంది. స్వార్థ పంకిలమైన చుక్క భావ రాక్షసి ఆకుటుంబ సుఖాన్ని మ్రింగివేయడానికి నోరు విచ్చుకొని కూర్చుంది.

నూర్చి కుప్పవేశారు. యజమాని వచ్చి ముద్రవేసుకొని వెళ్లాడు. ధాన్యం రేపు పడతారు. ఆరోజున కుప్ప కాపలాకి వెళ్ళవలసిన భారం రాజిగాడిమీద పడ్డది. కొండడి కింకా సరిగ్గా జవ కలగకపోవడంచేతనూ మంచులో పడుకొంటే జబ్బుతిరగ పెడుతుందనీ 'వస్తా'నన్నా అన్నను యింటివద్దే నిలిపి చేతికర్రతో సపత్నీకంగా బయల్దేరాడు రాజిగాడు.

చుట్టూ అంధకారం. ఆకాశం యెంత నైల్యంగావుందో భూమికూడా అంత మిట్టపల్లాలు విడదీయలేని చీకటి ముద్దలాగావుంది. చుక్కలు తమ శక్తివంచన లేకుండా మిణుకుమిణుకుమంటూనే వున్నాయి, రాక్షస హృదయంలోని అణిగిపోనున్న సద్గుణాలులాగా. పిశాచ హృదయంవలె అగాధమైన ఆ అంధకారాన్ని చీల్చుకొంటూ నక్కలకూతలు వినిపిస్తున్నాయి. మొగానికి మొగం కనపడని చీకట్లో పారవేసుకొన్న దేదో వెదుకుకొం

టూ వున్నట్టు చల్లనిగాలి అటూ యిటూ తరుగుతూ వుంది.

రాజిగాడూ, చుక్కీ కుప్పకాపలా కున్నారు. వెచ్చని గడ్డిపరచుకొని ప్రక్క సిద్ధం చేసుకున్నారు. ఆ అంధకారంలో ఆయేకాంతంలో చుక్కి దురాలోచన విజృంభించింది. తనహృదయం విప్పి భర్తముందు పెట్టడానికి అదే తగిన అదను. ఆ పాపభాండాన్ని యే విధంగా పగులగొట్టాలో ఆలోచించుకుంటూ వుంది. రాజిగాడు చుట్టముట్టించడానికి చిన్న మంట చేశాడు. ఆ వెలుగులో చుక్కి రెండు కళ్ళూ విషాన్ని కక్కుకుంటూవున్న ఆడపాము కళ్లులా భీభత్సంగా వున్నాయి.

చుక్కి చెపుతూవున్న మాటలకు గజగజలాడిపోయాడు రాజిగాడు. తనేమొగము పెట్టుకొని అన్నతో పంచుకుంటాడు?. కారణమేమంటే యేం చెప్పాలి? ఇంతవరకూ నిశ్చింతగా జీవిస్తూవున్న తన కేంలోటని పెళ్లాంమాటవిని వేరుపడడం? పనియెక్కువనా? సంసారి అయాక పనిచేయక తప్పుతుందా! ప్రస్తుతం కాపుల్లో అన్నగారి కివున్న పరపతీ, తనంటే అన్నా వదినా చేసేమన్నింపూ అన్నీ ఆలోచించుకొంటూన్నాడు. పుట్టినప్పటినుంచీ అతి గారాబంగా పెంచి పెద్దచేసిన అన్నమీదికి కత్తెత్తలేకపోయిందతనిచెయ్యి. మోజుపడి తెచ్చుకొన్న పెళ్ళాంమాట త్రోసివేయడానికతని మనసిచ్చగించలేదు. తనబుద్ధికి తోచిన కష్టనష్టాన్ని వివరించాడు. అంతకంటే యెక్కువగా వాదించింది చుక్కి, కళ్ళనీళ్లుకూడా కార్చించి. ఆ నీళ్ళల్లో అతనిహృదయం మెత్త పడింది. ఆదెబ్బతో యేమూలనో మిణుకు మిణుకు మంటూవున్న ధర్మచింత చప్పగా చల్లారిపోయింది.

౩

రోజూ సమయా సమయాల్లేకుండా తోడికోడళ్ళలో పోట్లాటలు చెలరేగాయి. పనికి వంతు, పాటుకువంతు, నిల్చుంటే వంతు, కూర్చుంటే వంతు. వంతుల్తో సంసారం వాడుకెక్కింది. ఇదివరకు స్వర్గానికి పోటీచేసే ఆ సంసారం యిప్పుడు నరకంకంటే వేరొక పెద్ద నరకంగా మారిపోయింది. పగలు పొలంలో పని చేసిచేసి వచ్చి యిల్లు చేరుకోగానే విశ్రాంతిపొందే ఆరోజులు గతించిపోయినై. అన్నదమ్ములోపిక పట్టినా కొన్ని రోజుల్లోనే యీ యమయాతన సహించలేక పోయారు. ఇద్దరూకూడా బలుక్కున్నారు. మరుచటి రోజునుంచి కాపురాలు వేరన్నారు.

రాజిగాడి వంతుకు రెండు దుక్కిటెద్దులు, ఒక ముసలిగేదె, పుట్టెడు ధాన్యం వచ్చినై చెప్పుకోదగ్గవి. ఆయింటి ప్రక్కనే ఒక చిన్న గుడిసె వేసుకుని ఆయింట్లో క్రొత్తదీపం వెలిగించారు. ఇదివరకున్నచోటు వొడుదొడుకుల్లేనిది. ఇప్పటిది ఆడరాజ్యం. చుక్కికి కావలసినంత విశ్రాంతి. ఇప్పుడు పనే చెయ్యనక్కరలేదు. తన చెప్పుచేతలకు 'ఊ' అనే వారే కాని 'ఆ!' అనే వారెవరూ లేరిక. తనరాజ్యంలో రాణీతాను. భర్త ఆజ్ఞాకారి సచివుడు చుక్కి పనిప్పుడు వేస్తే వెయ్యి పుటాలుగావుంది. మళ్ళీ వొక్కసారి పెట్టెలో దాగున్న పిన్నులూ బ్రోచెస్సూ పౌడర్లూ అన్నీ పైకి వచ్చాయి. రోజుకొక మోజుగా వేషం బనాయించేది. ఆముస్తాబుకు పల్లెటూరి గాలిలో పెరిగిన రాజిగాడు తాళుకోలేక పోయేవాడు.

రాజిగాడొక కాపు భూమిని కౌలుకు తీసుకున్నాడు. ఇదివరకుకంటే రెక్కలు ము

క్కలయ్యేటట్లు పనిచేసేవాడు. అదివేరుపడిన వేళావిశేషమో, అతని అదృష్టమోగాని అక్కళ్లు పాలుపోసుకొనే సమయానికి తెగుళ్లు తగలటంచేత బొత్తిగా అన్యాయం అయిపోయినవి. పుచ్చుకొన్న పొలానికి తగినట్టుగానే నీటియెద్దడికూడా వచ్చింది. మిగుల్తుందనుకొన్న ఆయేటిపంట వ్యవసాయఖర్చులకే మిగల్లేదు. మొదట్లోనే హంసపాదు. ఒకేటికొకేడు తల్లిపిల్లాతో బాకీ పెరిగింది గాని వేరేయేంలేదు. బాకీ అసలుఫాయదాలకు నోటు వ్రాయించుకొని మామూలురైతు పొలం కౌస్తా యివ్వను పొమ్మన్నాడు. చాలామందిని అడిగాడు కాని పెట్టుబడి పెట్టేవాళ్లు, పొలం యిచ్చేవాళ్ళూ యెవరూ కనిపించలేదు. గతిలేక అంతకంటే మతిలేక మామూలురైతుక్రింద భత్యాలకు పాలేరుతనానికి కుదరవలసి వచ్చింది. భార్యతో యీసంగతంతా చెప్పాడు. తనకు పొలం యివ్వవద్దని తన అన్నగారే అందరితో చెప్పినట్టు భార్యా పురెక్కించింది అతని కప్పుడు తన కడ్డువచ్చేది అన్నగారేఅని నమ్మాడు. పూర్వపు భక్తివిశ్వాసాలు బూడిగి కాగా క్రోధంలో తన కన్నింటికి అడ్డువచ్చే అన్నగారిని యేంచేసినా పాపం లేదనుకొన్నాడు. అతని అవస్థ కూడా చాలా దారుణంగానేవుంది. పుట్టినప్పటినుంచి ముప్పొద్దు పెరుగుతో పెరిగిన ఆ జీవి పెరుగూ చల్లా లేదుకదా గంజినీళ్ళకే మొగం వాచిపోతున్నాడు. దుర్భరమైన ఆ దారిద్ర్యావస్థలో వున్న వివేకం కాసంతా మన్ను కొట్టుకపోయింది. ఇదివరకు కళ్ళకు తళతళలాడే చుక్కచెక్కులు యిప్పుడు బల్లాల్లాగా గుచ్చుకుంటున్నాయి. పూర్వం వున్న ప్రేమా అభిమానం అంతా మాయమయింది. ఒకోసారి వొళ్లు తెలియని కోపంలో చుక్కని గొడ్డును బాదినట్లు బాదేవాడు కూడా. యీ పరిస్థితులకల్లా మూలం చుక్క అన్న సంగతి అప్పుడప్పుడు తలంపుకు వచ్చినా తనకు లేని సుఖం, కలిమీ అన్నగారనుభవిస్తున్నాడే అన్న కడుపుమంట దాన్ని రానిచ్చేదికాదు. చుక్క కూడా యేవిశ్రాంతి కోసం నిండు కుండను రెండుచేసిందో ఆ విశ్రాంతి యిక్కడా దొరకడం లేదు. పూర్వం కంటే కూడా బండచాకిరీ చేయవలసి వచ్చింది. రెక్కాడితేగాని డొక్కాడదు.

నానాటికి రాజిగాడిపని యింకా హైన్యంగావుంది. రైతిచ్చే భత్యం రెండు పొట్టలకే సరిపడలేక పోయింది. అతనికి పరువాలేదు. పరపతి అంతకు మునుపేచచ్చింది. బ్రదుకు సాగడంలేదు. పూటీగోతుల్లోని వొంటెద్దుబండిలాగా మాట్లాడితే ఆగిపోతూవుంది. అన్నను వొకటి రెండుసార్లు రెండు మూడు తూములు ధాన్యం చేబదులివ్వమని అడిగాడు కాని ఆ పిల్లలుగల సంసారి అతని కోర్కె సంపూర్ణంగా దీర్చలేక పోయాడు. అదీ అతనికిగల అన్నమీది కోపాన్ని వొకసారి రేపింది.

రెండు మూడు రోజులనుంచీ యింట్లో గిద్దెడు గింజలులేవు. రైతింటికి వెళ్ళి వొక్క తూముడు గింజలు కొలిపించమని ప్రాధేయపడ్డాడు. ఏపనిమీదనో అంతలో అక్కడకు వచ్చిన రైతు భార్యా సందెడు పుల్లలు దొడ్లోనుంచి తెమ్మని పురమాయించింది. పుల్లలు తెచ్చి పడవేసేలోగా యేదో పనిమీద కొండడు అక్కడకువచ్చి రైతుతో మాట్లాడి వెళ్ళిపోతూవున్నాడు. రాజిగాడికి ధాన్యం యివ్వనని ఖచ్చితంగా చెప్పాడు రైతు. కూడులేక చచ్చిపోతామన్నా వూరుకున్నాడు. కాని

పట్టుమని పదిమాసికలు కొలిపించలేను. ఇది అంతా తన అన్నపన్నాగమే అనుకున్నాడు. అతనికి శక్తేవుంటే అన్నను నిల్చున్నపాళాన కొరతవేయించే వాడు. దరిద్రుడు! ఏంచేస్తాడు?

అతను చెప్పిన మాటలకు భార్య మెగ త్రోసింది. కడుపులోకి గంజిలేక తనూ భార్యా పస్తుంటే, కడుపులో చల్ల కదలకుండా అన్నకుటుంబం పడుకుంది కన్నెరుగకుండా. ఆ కారు చీకట్లో ఆయింటివేపు చూస్తూవుంటే అతని గుండెల్లోకి మంట ప్రజ్వరిల్లింది. ఒళ్ళంతా తేళ్లు ప్రాకినట్లయింది. అతనిలోవున్న రాక్షసత్వం వేయిపడగలతో తాండవమాడుతూ వుంది. సముద్రంలో అలల్లాగా దుష్టభావనలు వొకటి తరువాత వొకటి ముందుకు త్రోసుకు వస్తూవున్నై. ఆభావ పరంపరలతో అతని తల్ల బ్రద్దలై పోతూవుంది. ఖూనీ చేసేముందు మనుష్యుడు వొళ్ళంతా గజగజ లాడేటట్లు అతని ప్రతి వెంట్రుకకూడా స్పందిస్తూవుంది. అతనొక అగ్నిపర్వతంలాగా సెగలు పొగలు గ్రక్కుతున్నాడు.

* * *

పిల్లా జెల్లా గొల్లుమంటూ వీధిలోకి వచ్చారు. మాలపల్లి అంతా లేచింది. కొండడియిల్లు భగ భగా మండిపోతూవుంది. కొండడు మంటనుండి సామాను తేవడంలో వొళ్ళంతా కాలి కమిలిపోయింది. అగ్నిదేవుడు ఆకలితోవున్నట్లు రాజిగాడి యిల్లుకూడా అరిగిస్తూవున్నాడు. ఇక్కడ కొండడి ప్రాణాలు అనుమానంలోపడ్డాయి. అందరిలో తమ్ముణ్ణి పిల్చి "తమ్ముడూ! పిల్లలు" అన్నాడు. రాజిగాడు "నేనే పాపాత్ముణ్ణి—" అంటూ వుంటే "చాలును. తెలుసు. ఇద్దరం అన్నదమ్ములం" అంటూ కళ్ళుమూశాడు. అప్పటికే సగంపల్లిని జీర్ణంచేసుకొన్నా డగ్నిహోత్రుడు.

నూతనముగా ప్రచురింపబడిన కలిక అను కథల సంపుటమునుండి.

రాళ్లుగా మారిన రమణులు

రమణులు రాళ్ళవడమంటే యీకాలంవాళ్ళకి విచిత్రంగా తోచవచ్చునుకాని ప్రాతగాథలను నమ్మిన పెద్దమనుష్యులారాళ్ళకు పసుపు కుంకుమలు పెట్టి పూజిస్తారు. మరి యీకాలంవాళ్ళకి ఒక సమాధానం చెప్పకతప్పదు, మొండితేలిన మనుష్యులుంటారుగదా వాళ్ళు రాళ్ళకంటె మెత్తనివారు కారు. ఈలాంటివారిని మనమనేకమందిని చూచుచునే యున్నాము. రంభ రాయయినదంటే కైక మాత్రము రాయికాలేదా రాముణ్ణి అడవికి పంపినప్పుడు. చింతామణి తల్లి శ్రీహరికంటె మొండిబండ ఇంకొకటి వున్నదా? ఇక ప్రస్తుతవిషయము చూదాము.

దేవేంద్రభవనము అందమంతా రంభలేకపోతే అరణ్యమల్లే వుంటుంది. ఆభవనంలోజరిగే ప్రతి విందుకీ, ప్రీతిభోజనానికీ రంభచేయిపడందే పదార్థాలు రుచింపవు. అన్నిలోకాలజనం దేవేంద్రభవనాన్ని దర్శించడానికి పోతూవుంటూరు. పోయినవారల్ల రంభని మోహించేవారు ఆమెచేతికి తాంబూలమిచ్చి పుచ్చుకొనేవారు. అంతఅందం ఆమెలో ఎక్కడున్నదో చూడవలసిందే! మహాకవులంటివారు ఆమెను వర్ణించి వర్ణించి గుటకలు మింగుకున్నారు అంతకంటె నేను వ్రాద్దామనే వున్నదిగాని అసలు చెడుతుందేమో అని భయం. నామాదిరి భయమే కొందరికుంటుంది. ఏ ఆంధ్రకేసరివంటివాడో దేవేంద్రలోకానికి! ఆహ్వానింపబడితే రంభకుకూడ తన నిర్మలత్వమును దానిమిచ్చి నమస్కరించుతాడు .ఇట్లాంటివాడే విశ్వామిత్రమహర్షి. సత్యస్థాపనమునకై బుర్రగొరిగించుకొన్న ధీరుడు. ఘోరముగా తపస్సుచేస్తున్నాడు, ఇంద్రపదవిని దిగమ్రింగుటకు చూచుచున్నాడేమో అని హడలిపోయాడు ఇంద్రుడు. వెంటనే తనకామినీ అస్త్రమును ప్రయోగించాడు విశ్వామిత్రుని యెదుట రంభ తాండవమాడసాగిది. కాని విశ్వామిత్రు డుగ్రుడై సృష్టికి ప్రతిసృష్టిచేసిన నావద్దనా నీ యాటలని ఆమెను రాయిలా పడియుండమని శపించెను.

దేవేంద్రభవనమున రంభాసంభోగము ననుభవించని అపవిత్రుడులేడు. ఇట్టి యీసాద్వికీయవస్థ శాపఫలితమా లేక అపుణ్యాత్ముల పాపభారమా?

* * *

నరనారాయణులు గంధమాదన పర్వతముమీద ఘోరతపస్సు ప్రారంభించారు. ఆధాటితో ఇంద్రుని పీఠము కదిలిపోయింది. తనపదవికే భంగము కలుగునోయని తలంచి చేయునదిలేక తపోభంగముచేయుటకై తన యప్సరసదండును పంపెనుకాని కేవలము మోహినీ యవతారమెత్తిన నారాయణుని ముందీ వేషములు సాగునా? తాను ఊర్వశిని ప్రతిసృష్టిగావించెను. పాపము దేవేంద్రుడే ఊర్వశిచేతిలో బడిపోయెను. దేవేంద్రసభలో ఊర్వశికూడ ఒక నటకురాలిగా తయారయ్యెను. ఆమె యనుభవమును తిలకింపుడు. ఆమె సప్తఋషులలో నగ్రగణ్యుడగు వసిష్టునకు మాత. పతివ్రతాతిలకములగు అరుంధతిలోపాముద్రలకు అత్తగారు. నరమాంసమును బాగా జీర్ణముచేసికొన్నట్టియు, వింధ్యపర్వతముల నణగత్రొక్కినట్టియు,సముద్రమును పుడిసిట పుచ్చుకొన్నట్టియు అగస్త్యుని జననకారకురాలు. విజయుని చేరబోయి విఫలురాలైన జారిణి. పురూరవుని ముద్దుభార్య. భారత భాగవతములను సప్తదినములలో వినుపింపగల మేధావంతునికి రూపముగలిగించిన రమణి, స్త్రీపురుషబేధములేక పరగిన పరబ్రహ్మస్వరూపియగు శుకునికి మాత. మబ్బుతోనుండు ఎండవలె అన్యోన్యముగా తిరుగు వరుణ సూర్యుల చిత్తమును హరించిన మనోహారిణి, కాని యూర్వసి వరు

ణుని ప్రేమించిన కారణమున సూర్యునిశాప మనుభ వింపవలసి వచ్చెను. తుట్టతుదకు శిలయైపోయెను.

యీఫలితము జారత్వమువలన కల్గినదేకదా!

* * *

ప్రసిద్ధిచెందిన అహల్యనుగూర్చి రామాయణము లో మనము చదివియేయున్నాము. యీమె బ్రహ్మ మానసపుత్రిక. రూపలావణ్యములం దతిత. యీమె లావణ్యమున కచ్చెరువంది దేవేంద్రాదులు సైతము బ్రహ్మ కల్లుండ్రు కాదలచిరి కాని బ్రహ్మ వివాహ మునకు పూర్వ మీవరులందరికి ఒక పరీక్ష పెట్టెను. యీపరీక్షలో ధనమిచ్చి వుత్తీర్ణులగుట సాధ్యము కాదు. భూప్రదక్షిణముచేసి ముందుగా తిరిగివచ్చిన పెండ్లికొడుకున కిత్తునని పల్కెను. దేవేంద్రుడు పుష్పకవిమాన మెక్కిపోయెను. వరుణుడు మేఘా లపై ప్రయాణముసాగించెను. యముడు దున్నపోతు మీద. కాని పాపము గౌతముని కేమున్నది. వడక లంకించుకున్నాడు. ఎంతసేపు నడుస్తాడు. ప్రక్క న నందనవనంలో యీనుచున్న కొర్రె నావుచుట్టు ప్రద క్షిణంచేసి బ్రహ్మయొద్దకు పరిగిడెను.

భూప్రదక్షిణము చేసితి నాయని బ్రహ్మ ప్రశ్నిం చెను. మేధాశక్తిగల గౌతముడు 'గోమాత, భూ మాత ఇద్దరునొక్కటే-ఈనుచున్న గోమాతకు ప్రద క్షిణము చేసినచో భూప్రదక్షిణము చేసినట్లే' అని పురాణగ్రంథములలో నిదర్శనములు చూపాడు.

* * *

గౌతమునికి అహల్యకు వివాహమైనది. సూర్యుడు దేవేంద్రుడు తిరిగి తిరిగివచ్చుసరికి అహల్యకు వివాహ మైయుండుట మూడ కడుపుమండి వెంటనే గౌత మునిపై కత్తులునూరారు కానివారికన్ను అహల్యహర ణము మీద వేయుండెను. ఆపనిలో వారిసెగ్గిరి. వీరు భయముకు ఆమెకడుపున రెండు కాయలు—వాలి సుగ్రీవులు—కాచినవి. గౌతమునకొక పుర్వు పూసి నది. యీగుట్టక్రమేణా బయటపడింది. వారిద్దరిని గౌతముడు సముద్రములో పారవైచెను.

ఇప్పుడు అహల్య రాయి అనుటకు సందేహమా? ఒకవేళ రాయికి బిడ్డలున్నను ఇంతటిపని చేయక పోవునేమో!

ఆమె శిలయై పడియుండుటకు శాపకారణమా లేక జారత్వ ఫలమా?

జారత్వము అనునది ఏనాటినుండియో నున్నది. దీనిని మాన్పుటకు అప్పటినుండియు ప్రయత్నములు జరుగుచునేయున్నవి. రాజదర్బారులు సాగినంతకాల మీజాడ్యము విచ్చలవిడిగా సాగెను. విజయనగర సామ్రాజ్యమున కళావంతుల కొరకొక వీధి నిర్మింప బడెను. సైనికులు యుద్ధముచేసినపిమ్మట విశ్రమించు సమయములో వారుత్రాగి ఓడిపోయిన యూళ్ళలోని స్త్రీల సౌసీల్యమును కాపాడుటకుగాను, వారి కామ తృప్తికొరకు వీరి నుపయోగించుచుండెడివారు. ఇప్పు డా విజయనగర సామ్రాజ్యమంతయు రాళ్ళ పాల య్యెను గదా!

జారత్వములో మనిషిని రాయిచేసే గుణములేదం టారా, జారత్వమున్న మానవుల ఆరోగ్యము నశిం చును. ధనమానములుపోవును ఎట్టిఘోరమైనాచేయ వెనుతీయరు. సృష్టి ఆదినుండి నేటివరకు విజృంభిం చుచున్న యీజారత్వము నశింపమార్గమున్నదా? ధనికునిధాటి అరికట్టదరిద్రులు శక్తివంతులగుదురా? ఇది స్త్రీపట్లయింతఘోరముగానుండుట కారణమో? యింతకు మనము చేయలేనిదానిని విధిఅంటాము.

—కె. కాంతామణి.



అడ్డం తిరిగిందికథ

రచయిత:

మలపాక వేంకటాచలపతి, బి.ఏ. (ఆనర్సు).

౧

...కళ్లు జ్యోతులులా ఉన్నాయి, యింకా పిడిస్తే రక్తం కారుతుందా, అన్నట్లు. ఒక్కడూ గదిలోకూర్చుని ఏమేమిటో ఆలోచనలో పడ్డాడు.

'తాయిలం' అంటూ వెనకాల చేతులు పెట్టుకొని శంకరం 2 ఏళ్లు కుర్రాడువచ్చి తండ్రి ఆలోచనలను మటుమాయంచేశాడు. తండ్రి ఊరికే చూశాడు కొడుకువంక.

'నీకింతేనా పెత్తను' అన్నాడు తండ్రిని చూచి.

'నాకొద్దులే నాన్నా, యిల్లాదామ్మా' అని రామమూర్తి దగ్గరికి తీసుకోబోయాడు 'అమ్మా- దాను' అంటూ దూరంగావెళ్ళిపోయాడు శంకరం.

అభం శుభం ఎరగని ఆకుర్రాణ్ణి జూచి ఏడవాలో నవ్వాలో కూడా తెలియలేదు రామమూర్తికి.

శంకరం గదిమూలకెళ్లి నెమ్మదిగా బూరి చిదిపి తింటున్నాడు. అల్లాటి సమయాల్లో ఇంక మాట్లాడడు. రామమూర్తి మళ్లీ ఆలోచనలో పడ్డాడు. పండువంటిసంసారం అల్లా భగ్నమవుతుందని ఎప్పుడూ అనుకోలేదు. ఏదోశాస్త్ర జ్వరమేకదా తగ్గకపోతుందా అనుకొన్నాడుగాని తనకొంప ముంచుతుందనుకోలేదు. పిల్లలిద్దరు చిన్నవాళ్లు. వాళ్లనెవరు చూస్తారు. ఎవరుచూస్తే తల్లి లేనిలోటు తీరుతుంది? ఎంతకాలమని తల్లిని మరిపించగలడు?

'తమ్ములూ, చంకలం' అంటూ రాఘవులు గదిలోకివచ్చాడు. 4 ఏళ్లకుర్రాడు. 'ఇల్లాదామ్మారఘూ' అన్నాడు రామమూర్తి. గాని రాఘవులు ఎర దగ్గరికే వెళ్లాడు ఇద్దరూ బూరికోసం తగువు లారంభించారు.

'అమ్మనలుగు, నేపెత్త' నంటున్నాడు శంకరం. అమ్మెక్కడుందో వాడికేం తెలుసు?

రాఘవులు బలవంతాన్ని చిన్నముక్క చిదిపాడు. శంకరం బూరినేలనువేసికొట్టి మారాం మొదలుపెట్టాడు.

ఇదిగదిలోగొడవ.

ఇకపైన—

సంభావనసరిగా ముట్టలేదని. బ్రాహ్మలు పీకిదాకా మెక్కినకంతాల్ని బాగాలేవనత్తి శ్రాద్ధాలుపెట్టు తున్నారు.

'సోమయాజని, యజ్ఞం తగులడ్డానాయెను- అర్ధకితక్కువైతే పుచ్చుకొనను'—

'నామనవి వినండి' అని వెంకటశాస్త్రి.

ఆయనకర్ధయిస్తే, నామొహానికి పావలాయేనా, అంటాడు చయనులు. 'ఇందాకా పుచ్చుకొని మళ్లీవస్తావేమయ్యా' అని వెంకటశాస్త్రి, అరువులు—

వంటపందిల్లో—'నాకూతురో కూతురా' అని ముసలమ్మ, పన్నెడు అహూరాత్రాలు ఏడవడంమూలానీ బొంగురుపోయిన కంఠంతో.

ఈగోలఅంతా చూచేసరికి 'సన్యసిద్దామా' అనిపించింది రామమూర్తికి.

౨

సంభావనబ్రాహ్మల సద్దణిగింది. ముసలమ్మ బొంగురుగొంతుక ఏడుపు మధ్యనుంచి రామమూర్తికి ఏవో గుసగుసలు వినబడుతున్నాయి, పక్కగదిలోనుంచి.

'ఎంతవయస్సుంటుంది ?'

'13–వ ఏడు వెళ్ళింది. కాని వాళ్ళ... ...గోవగా 16 ఏళ్ళ...ఉంటారు.

'...బాగా ఏదిగినపిల్ల...రేపో మాపో అనేలాగుంటే...'

'అన్నయ్యా...చాదస్తం... నే నెరుగుదును ముక్కుతీరూ అది. ఎర్రతేలులా గుంటుంది'—రామమూర్తి మేనత్త.

'మంచిదెప్పుడో..రామమూర్తితండ్రి.'

'పంచాంగం తీసుకురండి' అన్నాడు. గంగమ్మ పంచాంగానికి రామమూర్తి ఉన్న గదిలోకి వచ్చింది.

'పంచాంగమెందుకు?' అన్నాడు రామమూర్తి.

'మీనాన్న తీసుకురమ్మన్నాడెందుకో'

'ఇల్లారమ్మను ఆయన్ని'

'ఎవరితోనో మాట్లాడుతున్నాడువస్తాడు'

'వెధవగొడవలకేమిలే గాని ఇల్లారమ్మను ఒకసారి—'

ఎప్పుడూ తండ్రినిగురించి పల్లెత్తుమాట అని ఎరగని రామమూర్తి నేటిమాటలు చూసి మేనత్త ఆశ్చర్యపోయింది.

'ఎందుకబ్బాయీ' అంటూ వెంకటశాస్త్రి వచ్చాడు.

'ఎల్లుండి ఆఫీసుకి వెళ్లాలి'

'ఈవారంరోజులు సెలవుపెట్టరాదూ.'

'వీల్లేదు'

'అంటే ?! వాళ్లుసెలవివ్వరా?'

'వాళ్లు సెలవుయివ్వరు, నాకుండటానికి వీల్లేదు'

శాస్త్రికెల్లా మాట్లాడాలో తెలియలేదు. గంగమ్మ అందుకుంది.

'చేబియ్యం వారిపిల్ల నిస్తామంటున్నారురా, రాముడూ'—అన్నది.

'వాడితో చెప్పేదేమిటే—'

'నాన్నా, మీరు పెద్దలుగాని, యీవిషయంలో మూర్ఖులులానడుచు కుంటున్నారు, నాపెళ్లాంచచ్చి పదిహేనురోజులు కాలేదు. అప్పుడే పెళ్లిబేరాలు, కొంపలుమునిగి పోయినట్లు. మనిషి అన్నవాడికే దయాంతఃకరణాలు లేవుకాబోలు. వెధవశాస్త్రాలపేరు చెప్పి నెలలోనే ద్వితీయం చెయ్యాలి కాబోలు' 'ఏడిశావ్ ,పుల్లాయ్' నీకేం తెలుసు. ఎంతమంది చేసుకోడంలేదు! 12 రోజులు వెళ్లిన మన్నాడే చేస్తారు. నేనింకా 4 రోజులు ఆలస్యం జేస్తున్నాను'

'గొప్పపని చేస్తున్నారు? ...కూడా కూడాతిరిగేది పోతేదాని మాటలత పెట్టకూడదూ!తద్దినాలు పెట్టాలికావోయి ఆపేతుమండి పోతున్నట్లు...అసలది పోయినట్లేలేదునాకు. అందెలుచప్పుడు చేసుకుంటో ఇంకా ఎక్కడనుంచో వస్తోన్నట్లేఉంది. అట్లాంటిదాన్ని మరిచిపోయి ఏదో విరిగిన చొక్కాపెంటమీద పారేసినట్లు పారేసి, మన్నాడే కొత్తదాన్ని కట్టుకుని కులాసాగా ఉండమంటారా!...

పదిహేరింది చేస్తున్నారన్నమాటేగాని యింకే మీఆలోచనక్కర్లేదూ? మీకు కోపం వచ్చి నాసరేగాని ఆమాట తలపెట్టారంటే ఇంక మీమొహంచూడను......'

'అయితే అసలు పెళ్లేచేసుకోవుట్రా'

'ఇదేనా సమయం!'

3

జగన్నాథశాస్త్రికి విమల ఒక్కర్తేకూతురు. అంతగా కలవాడుకాడుశాస్త్రి. అందుచేత రెండోపెళ్లికొడుకైనా 'రామమూర్తికి ఇవ్వడానికి' నిశ్చయించాడు.

విమలకి 13 ఏళ్లువెళ్ళి 14-వ ఏడువచ్చినది. కట్నం ఇవ్వలేక తన్ను రెండోపెళ్లివానికిస్తున్నాడు తండ్రిఅని తెలుసుకునే జ్ఞానండున్నది. రామమూర్తి కూడ రెండోపెళ్లి అయినాఆట్టే పెద్దవాడుకాడు. కాని ఎందుచేతనో ఈసంబంధము విమలకి నచ్చలేదు. తండ్రితో తనకీపెళ్లియిష్టములేదని చెప్పుటకు సాహసించలేకపోయినది. తల్లితో సిగ్గివిడిచి. చెప్పలేదు.*****

నెలలోపుగ పెళ్లిచేయకపోతే తప్పుగా ఉంటుందని గంగమ్మ అన్నగార్ని వేధించుకు తిన్నది. వెంకటశాస్త్రికికూడ సంబంధము సమకూడిందికదా? రామమూర్తి అనుమతిం చేదేమిటని జగన్నాథశాస్త్రితో మాట్లాడి ముహూర్తము స్థిరపర్చాడు.

* * *

రామమూర్తి అత్తగారు పెళ్లి మాటలు విని ఇక ఆకోంపలో నిలవలేకపోయింది. మనుమల్ని తీసుకువెడ్తానని వెంకటశాస్త్రితో అన్నది. కాని గంగమ్మపిల్లల్ని పంపవద్దని అన్నగారి నాజ్ఞపెట్టింది. పెద్దకుర్రాడు రాఘవులు అమ్మమ్మతో వెడతానని మంకుపట్టుపట్టాడు. 'పల్లకీలో నాన్నతోకూర్చుందువుగాని, అమ్మమ్మతో వెళ్లవద్దని' గంగమ్మ కుర్రవాడికి చెప్పిందికాబోలు నీతోరాను, పల్లకీలో ఊరేగుతానని ముసలమ్మతో చెప్పాడు రాఘవులు. బాబుకి పెళ్లని సర్దాయే, కాని తనకి సవతితల్లి వస్తుందని కుర్రకుంక కేమి తెలుసు!


రామమూర్తికీ సందర్భాలన్నీ తెలుసు. తనతో సంప్రదించకుండా తనకిష్టములేదని తెలిసికూడా పెళ్లినిశ్చయించిన తండ్రిమీద చాలకోపముకలిగింది.

* * *

హడావడిగా జగన్నాథశాస్త్రి పెళ్లిప్రయత్నాలుచేశాడు. దగ్గరచుట్టాలు నలుగురు వచ్చారు. కళ్లనీళ్లతో తలనీళ్లుపోసుకున్నది పెళ్లికూతురు. ...ముహూర్తసమయం దగ్గరకువచ్చింది. పెళ్లివారెంతకురారు. ఇంతలో ఎవరోవచ్చి వెంకటశాస్త్రియింట్లో గందరగోళముగానున్నదని జగన్నాథశాస్త్రితో చెప్పారు. కన్యాదాత వెంకటశాస్త్రియింటికి పరుగెత్తాడు.

రామమూర్తి పెళ్లికి రానని భీష్మించుకు కూర్చున్నాడు-వెంకటశాస్త్రి బ్రతిమాలాడు. మేనత్త బ్రతిమాలింది, రామమూర్తి వినలేదు. 'నన్నునల్గురిలోను అవమానంచేస్తావా' అన్నాడుతండ్రి.ససేమిరా! అన్నాడు రామమూర్తి.

ఎవరేమి జేయగలరు? బాజాలచప్పళ్లాగిపోయాయి. వాటినిమించి కంఠాలతో దెబ్బలాట ప్రారంభమైంది. రామమూర్తి 'మీరు కొట్టుకుచావండి, నాకడ్డము వచ్చారంటే జాగ్రత్త' అని కుర్రవాళ్లనుతీసుకుని రైలుకివెళ్లిపోయాడు.



దీపావళి దినచర్య

ఆశ్వయుజ మాసాంతమునవచ్చు అమావాస్యకే దీపావళిఅనిపేరు. ఆరోజున ప్రపంచమంతటను దీప సమూహాములు వీరాజిల్లును. ఈ దినమునకుముందు రోజు అనగా ఆశ్వీయుజ కృష్ణపక్ష చతుర్దశిని నరక చతుర్దశి అందురు. ఆరోజున నరకాసురుడు సత్యభామచేత చంపబడినాడట. అది ఎంతవరకు నిజమో తెలియదుగాని మానవుని దేహమునకు అంటియున్న నరకాసురుడుమాత్రము వదలిపోవును.

చతుర్థశినాటి ఉదయమున అందరు కోడికూతతో లేచి టపాకాయలు మొదలైన జయధ్వనులతో తలలంటుకొందురు. పక్షినాదిని ఆరోజున ఉదయమునే ధనికులు మంగళవాయిద్యములతో అభ్యంగనము చేయుదురు యిదివారికి గొప్పపండుగ. గుజరాతిప్రాంతములందు దీనినే సంవత్సరాదిగా భావింతురు. శక్తికొలది వారివారికి వున్నంతలో క్రొత్త బట్టలుకూడా ధరిస్తారు. భోజనప్రియులు ఆనాదిన మునకూడా ఏవోపిండివంటలతో భోజనంచేస్తారు.

మరునాడు పిల్లలు ముందు లేచి తక్కిన వాళ్ళను లేపుతారు. ఎప్పుడు ప్రొద్దుకునుకుతుందా మన బాణాసంచా విప్పుదామాఅని గోతిదగ్గర నక్కల్లా బాణాసంచా పెట్టిన గదిచుట్టూ తిరుగుతారు. ఆదినము మైనం నూనిలో తడిపిన గుడ్డలతో కొన్ని వత్తులనుచేసి జాగ్రత్త చేసుకుంటారు. తాటాకులతో గుమ్మడిపళ్లుచేసివాటిలో వుమ్మెత్తకాయను సగముగాకోసి అందులోనున్న గింజలను ఊడబెరికి అందులో నూనిపోసి వత్తివేసి వీధ అరుగులమీద వ్రేలాడదీస్తారు. కొందరు చెరుకు గడలో లేక గోగుకర్రలకో వత్తులుకట్టి అట్టే బెట్టుకుంటూరు.

అది శీతాకాలమవుటచేతనో లేక పిల్లలకాపాలవల్లనో సూర్యుడుచట్టున అపరాధ్నిలో మునుగుతాడు వానిస్థానమే ఆక్రమించలేమా అంటూ వీధులన్ని దివిటీలతో నిండిపోవును. దాచియుంచిన చెరుకుగడల దివిటీలను వెలిగించి పెళ్ళిగాని ఆడపిల్లలు మొగపిల్లలు వాటిని యింటికి తూర్పుభాగముగా తీసుకువెళ్ళి బాగా మండినతరువాత.

దుబ్బు దుబ్బు దీపావళి
మళ్ళీవచ్చె నాగులచవితి
పుట్టామీద పొట్ట కర్ర
పట్టుకురా భావమరది.

అంటూ క్రిందకొట్టి పారేస్తారు. తరువాత కాళ్లు కడుక్కొని మాతృదేవతపెట్టిన మధుర పదార్థములను ఆరగిస్తారు. తరువాత వారివారి శక్తినిబట్టి బాణాసంచా కాలుస్తారు. పెద్దలు పిన్నలు వెలుగుచున్న మైనపువత్తిమీద గుగ్గిలంవేస్తారు దీనినే అగ్గి మీద

గుగ్గిలం అంటారు ఆగుగ్గిలం ఎట్లా విజృంభిస్తుందో వానిజీవితంకూడా అల్లాగా వుంటుందని నమ్మకం.

తరువాత కొందరు బాలవీరులు తాటిచల్లబాగ్గును వుప్పునుకలిపికట్టి పైనపేడపూసి ఎండబెట్టిన వుప్పుపొట్లములను ఒకకఱ్ఱలోపెట్టి కట్టిదానిని అంటించి ఊరంతాతిరుగుతారు విజయసూచకముగా.

భోజనానంతరము ప్రముఖులు పార్టీలుగా బయలుదేరుతారు అందులో వెలక్కాయలు గారకాయలు జోటులు గోడటపాకాయలు తారాజువ్వలు చిచ్చుబుడ్లు. చక్రకాయలు పిచ్చికలు బేపనపిత్రీలు,సిసింద్రీలు, మతాబులు-కాకరపువ్వు, ముత్యాలు-పొన్నకాయలు, మన ఈహడావిడిమాచి డబ్బుదోచుకుందామని ఇతర దేశాలనుంచివచ్చిదిగిన సీమటపాకాయలు అగ్గిపెట్లు కాకరపువ్వత్తులు కప్పగంతులు ఎలక్ట్రిక్ తీగా వెలాకోళంటపాకాయలు మొదలైనవి కాలుస్తారు. ఎవరివిమందు ఆరిపోతే వారు ఓడినట్లు యిది సాధారణముగా దెబ్బలాటతోనో లంకాదహనంలోనో అంతమవుతుంది.

ఇళ్లదగ్గరఅమ్మమ్మలు మొదలైనవారు దీపాలు పెట్టి పెసరపప్పు సెనగలు మొదలైన ప్రసాదాలు పెడతారు. అల్లరిపిల్లలు కురిడీముక్కలు ఎక్కడదొరుకుతాయా అని వెదకుతారు వీధిలో కిత్తనార, బొప్పాయి మొదలైన చెట్లుపాతి వాటినిండా దీపాలుపెడతారు యీరోజునసే క్రొత్తగా పెండ్లిఅయిన ఆడపిల్లలు. లక్ష్మీపూజ, మోచేటిపద్మం మూగిగౌరి, బతుకమ్మనోము మొదలగు పూజలు కూడా పడతారు. మోచేటిపద్మం నోము పట్టినవారు యీక్రిందిపాట పాడుతూ తులసిచుట్టూ ప్రదక్షిణచేస్తారు.

మోచేతిపద్మమ్ము పట్టేటివేళా
మొగ్గల్లు తామర్లు పూసేటివేళా
కాకరాయిపువ్వుల్లు పూసేటివేళా
కడవలతోవుదకమ్ము తెచ్చేటివేళా
బీరాయిపువ్వులు పూసేటివేళా
బిందెలతోవుదకమ్ము తెచ్చేటివేళా
సంధింట దీపమ్ము పెట్టేటివేళా
చాకింటిమడతల్లు తెచ్చేటివేళా
ఆవుల్లు గేదెల్లు వచ్చేటివేళా
ఆంబోతు రంకెల్లు వేసేటివేళా
కోడళ్ళు కొట్టుపసుపు కొట్టేటివేళా
గుండిగలతో వుదకమ్ము తెచ్చేటివేళా
అన్నల్లు అందనా లెక్కేటివేళా
తమ్ముళ్లు తాంబూలాం వేసేటివేళా
బావల్లు పల్లకీ లెక్కేటివేళా
మఱుదుల్లు మఱిజూద మాడేటివేళా
మద్దుడిమొహం అద్దాన్నిబోలు
తనమొహం తామర పద్మాన్నిబోలు
పద్మంపెట్టినచానకు పదివేలయేళ్ళు
అయిదోతనం

లక్ష్మీపూజ వృత్తం హింమాదేశమున చాలా జోరుగా జరుగును. యీదినమునసే ఆకాశదీపం, మొదలైనవి మొదలుపెడతారు. కార్తికమాసం ముప్ఫయిరోజులు రాత్రింబగళ్లు ఆరిపోకుండా ఎడతెగకుండా అఖండంగా వెలిగించే దీక్షా దీపానికి అఖండదీపం అని పేరు. దానికి యిదే ప్రథమదినము, దీపదానమున కిదియే ప్రథమదినము. ఇది మొదలుకొని యీనెలరోజులు దీపదానము చేసినచో స్వర్గముకలుగునని మనవారి నమ్మకము. అట్లా పురాణాల్లోకూడా వుంది. కాని యిది యీరోజులో వదలదు.

యీముట్టడికి ఆగలేక దోమలు యీగలు పాలాలుపడతాయి. యిందుకే కాబోలు యీహడావుడి.

మాలతీమాధవము లేక ప్రేమవిజయము

(భవభూతి)

మానవప్రకృతిని చిత్రించుట, ప్రకృతి శోభితములను ప్రదర్శించుట నాటకముల ముఖ్యోద్దేశములు. నాటకములు వ్రాయుటకూడా సులభసాధ్యము కాదు. ఇది ఏకొద్దిమందియో కవులసొత్తు. కవియైనమాత్రమున కలము చేబట్టి నాటకరచనకు ఉద్యుక్తుడగుట పొరపాటు. కవికళోపాసకుడు గావలెను. మానవ నైసర్గిక గుణములను హృదయ మననము చేసుకొనవలెను. ప్రకృతి ఆరాధకుడు గావలెను. 'కక్కుర్తి'కి కవులెందరో పుట్టుచు గిట్టుచుందురు. కవితామతల్లి వారివల్లే కడుపున బెట్టుకొనుచుండును.

నాటకరచయితలలో ప్రథమశ్రేణికి జెందినవాడు భవభూతి. ఇతడు సంస్కృతగీర్వాణికి నీరాజనము లర్పించిన నేర్పరి. వాఙ్మయమునకు మెరుగుపెట్టినదిట్టరి. దక్షిణదేశమునకు చెందిన విప్రవరుడై సను క్రీ॥ శ॥ 8-వ శతాబ్దమున కన్యాకుబ్జము'నకు వలసబోయి యశోవర్మయను రాజు నాస్థానపండితుడుగా నున్నట్లు చరిత్రవల్ల తెలియుచున్నది. భవభూతి వ్రాసిన నాటకములన్నిటిలో ప్రశస్తములైనవి మాలతీ మాధవము, మహావీరచరిత్ర, ఉత్తరరామ చరితము. సంస్కృత గ్రంథకర్తలలో కాళిదాసు తరువాత పేర్కొనవలసినవాడు భవభూతియే.

భవభూతి వ్రాసిన మాలతీమాధవము నాటకములలో తలమానికమని చెప్పవచ్చు. ఇది యించుమించు ఆంగ్లేయ కవిసార్వభౌముడగు 'షేక్స్పిరు', 'రోమియోజూలియట్'ను పోలియుండును. గాని అది విషాదాంతముగ ముగిసెను, ఇది సంతోషప్రదముగా పూర్తియయ్యెను. ఈనాటకరాజము చారిత్రాత్మకముగాని పౌరాణికముగాని కాదు. సాంఘిక రాజకీయావసరములకు ఉపకరించుటకు వ్రాయబడియుండలేదు. దీనియందు భవభూతి నాట్యకళాభిరుచులు తొలకరించెను. ఇది భవభూతియొక్క స్వకల్ప కవితాసృష్టిలో నుండి జనించిన నాట్యకళాకుమారి. ఇందు అనేక భావములు, మానవప్రవర్తనములు, వివిధ చిత్తవృత్తులు ఉల్లేఖింపబడియున్నవి.

ఈనాటకములో భవభూతి పవిత్రమగు ప్రవిమల ప్రేమకు ప్రథమాంజలి సమర్పించెను. శృంగారరసము అచ్చటచ్చట చిల్కరించెను. వీరరసము కొన్నిచోటులయందు వెల్లువలై ప్రవహించెను. కరుణారసము కొద్దిగా మచ్చుజూపెట్టెను.

మాలతి ఉత్తమ క్షత్రియజాతికి చెందిన యువతీలలామ. విదుషీమణి. అందకత్తె. మాధవుడుకూడ సుక్షత్రియ వంశీయుడు. ధైర్యస్థైర్య సాహసములు అతనికి ఉగ్గుపాలతో పెట్టినవి. సౌందర్యము అతనిసొమ్ము. బౌద్ధమతస్థురాలి శిష్యుడు. ఆరోజులలో బౌద్ధమఠములే సరస్వతీనిలయములై యుండెడివి. అచ్చటనే సకలశాస్త్రముల నేర్చుకొనుట కవకాశముండెను. ఇందుకు నిదర్శనము నలందా విశ్వవిద్యాలయమే. మాలతీ ప్రేమ పవిత్రమైనది. నిష్కలంకమైనది. సహజమైనది. కమండలిక ఆజ్ఞపై రాజమార్గము నెంబడి మాధవుడు పోవుచుండ మాలతి తన సౌధోపరిభాగముపైనుండి చూచుట తటస్థించుటతో ప్రణయగాథ ప్రారంభమాయెను. దీనినే పాశ్చాత్య గ్రంథకర్తలు ప్రథమదర్శనముననే ప్రేమ అని అన్నారు. ఇది ప్రథమ ఘట్టములోనే భవభూతి ప్రేక్షకులకు ప్రదర్శింప

జేసెను. ఈప్రణయజ్యోతిని మాలతీ మాధవులు మదనుని మందిరములో, ఉద్యానవనవాటికలలో కలుసుకొన్నపుడు ప్రజ్వలింపజేసెను. దీనినే 'డ్రెమేటిక్ డెవెలప్‌మెంట్' అందురు. ఈ నాటకమందు నాయికా నాయకుల ప్రణయభగ్న ప్రయత్నములు అనేకములు జరిగినవి. కష్టపరంపరలకు లోనైరి. ప్రేమవిచ్ఛిన్నమగుటకు బదులు బలీయమై గాఢముగా నాటుకొనెను. మాలతి కపాలకుంతలియను కాళీయుపాసకుడగు అఘోరఘుంతియొక్క అనుచరునిచే అపహరింపబడి 'చముండికాదేవి'కి బలియిచ్చునపుడు మాధవునిచే రక్షింపబడుట మొదలగు నాయకుని చర్యలు దీనికి ప్రబల నిదర్శనము. ఈదృష్టాంతములకు ప్రేక్షకులు డ్రెమాటిక్ యిన్‌ట్రోస్పెక్షన్ అందురు. ఈభాగమందు భవభూతి తనరచనాసామర్థ్యమును చాలా చక్కగా వెల్లడిచేసెను. వీనియందు రసపోషణకూడా సంతృప్తిగా నున్నది.

ఉత్తమ నాయికా నాయకుల కుండవలసిన సులక్షణములన్నియు పాత్రపోషణయందు భవభూతి నిర్వహించెను. ప్రధానకథకు భంగము రాకుండ ఉపకథనుకూడా నొకదానిని కల్పించి మొదటిదానికి మెరుగుపెట్టెను. ఇచ్చట మాధవుని హితుడగు మకరందుడు, మాలతిని పెండ్లాడ నిశ్చయించిన నందుని చెల్లెలగు మదయంతిక ముఖ్యస్థానముల నలంకరించిరి. వారిద్దరు ప్రత్యేకకక్షులకు చెందినవారు. ప్రేమపాశముచే బంధింపబడిరి. నందుడు భూరివాసు అను రాజుకోర్కెపై మాలతిని పెండ్లాడ నిశ్చయించెను. మాలతి మాత్రము మాధవుని ప్రేమించెను. మకరందుడు మాధవుని ప్రాణస్నేహితుడు. నందుని చెల్లెలగు మదయంతిక రూపరేఖావిలాసములకు ముగ్ధుడై పోయెను. తనహృదయము ఆమెకు సమర్పించివేసెను. ఇట్టిస్థితిలో కథను సామరస్యముతో సాగింపవలెనన్న కవిఎంత సమర్థుడో పాఠకులే గ్రహింతురుగాక! దీనినే కొందరు డ్రెమేటిక్ ప్లాట్‌ఆఫ్ కాంబినేషన్ అనియు మరికొందరు క్రీయేషన్ ఆఫ్ యునిటీ ఇన్ డైవెర్‌సిటీ అని యందురు. లలిత కళలకు సంబంధించిన చిత్రలేఖన, సంగీతము మొదలగు పరికరములను కవి ఉపయోగించి, చదువరులకు, ప్రేక్షకులకు కొంత తనివిదీర్చెను. డ్రెమేటిక్ రిలీఫు ఈవిధముగా అవకాశమిచ్చుట సుప్రసిద్ధ నాటకకర్తల లక్షణము. కథను విషాదాంతముగా వ్రాయుటకు భవభూతి సంకల్పించియుండవచ్చు. కాని నాయికా నాయకుల జీతములు అతి దుర్భరముగా చిత్రించుట తుదివరకు తన మనస్సు అంగీకరించినట్లు అగుపడదు. కనుకనే తుది అంకమునందు 'సౌదామని' పాత్రను సృష్టింపవలసి వచ్చెను. ఇది టెంపెస్టులోని అరెల్ పాత్రను పోలియున్నది. ఇంకొక దృష్టాంతము భవభూతిచే రచింపబడిన ఉత్తరరామచరితము. సీతారాములకు దుఃఖము కల్పించినను తుట్టతుదకు పునస్సమాగమము కలుగజేసెను.

భవభూతి మాలతీ మాధవుల పాత్రలను అప్రతిహతముగా సమర్థించెను. మనస్సునందలి భావములను, భావమునందలి గాంభీర్యము చాలా నేర్పుగా చిత్రించెను. ఇవిభవభూతి ప్రత్యేకతను వేనోళ్ళ చాటుచున్నవి. ప్రాచీన భారతీయ సాంప్రదాయములకు పూజనీయమగు స్థానమిచ్చెను. పాశ్చాత్య గ్రంథకర్తల అనుకరణములకు పై చేయి అనిపించుకొనెను.

—లక్ష్మీనారాయణ పాణిగ్రాహి.



స్త్రీలు పూజింపబడుచోట దేవతలు క్రీడింతురు.



మహిళాలోకము

స్వేచ్ఛ కోరుదువా?

స్వేచ్ఛలో పతనమున్నది. నుతజల పూరిత యగునది విచ్చలవిడిగా ప్రవహించి సముద్రుని చేరి తన సహజ మధురత్వమును కోలుపోవుచున్నది. లతానికుంజములు వృక్షజాలమున చుట్టుకొన్ననాడే అది శోభాయమానముగా నుండును. స్వేచ్ఛ గాపాకిననాడు మట్టికొట్టుకుపోవును. పూవును రక్షణలేక వదలిననాడు ఏ చిలిపి వాడైనా పుణికి నలిపివేయును. దీపము స్వేచ్ఛను కోరునాడు రూపే లేకపోవును. దానికి అద్దము అడ్డుఉన్ననాడే కాంతివంతముగా నుండును. ప్రకృతిలో దేనికికూడా స్వేచ్ఛ లేదు. క్రూరమృగమైనను విచ్చలవిడిగా తిరుగుచున్నదని మనము తలచినను దానికి వేటగానివలన భయముకలదు. స్వేచ్ఛతో కామము ప్రకోపించును. ఇది మధురమైనదే. కాని తేనెను చవిచూచుటకువచ్చు ఈగను తనలో ముంచి నసింపజేయుచున్నది. అట్టి దానిని నీవు కోరుదువా సోదరీ! నేడు విద్యాధికులమని విర్రవీగు కొందరు వనితలు ప్రేమతత్వము తెలుసునని కామములోపడి మగవానికివున్న అవినీతిలో పాలుకావాలనుట చూడ బహు విచారకరమైన విషయము. ప్రేమ విశాలమైనది. విశాల నదీప్రవాహమువలె వడుదుడుకులు లేక సాగును. కామము కొండలోయలలోని నీటివలె హృదయమును బరువెక్కించును. ప్రేమపూరితులకు నిర్మలహృదయముండును. నిందుకుండ తొణకునా? వారి నవ్వు ధవళమై సుధాకరుని తలపించును. కామము సర్వదోషములకు మూలము. అట్టి పిశాచముచే తినబడినవారు మగవారు. నీకు శక్తికలదేని ఆపిశాచమునుండి వారిని రక్షింపుము. కాని కామాతురతవై గృహమును త్యజించి స్వతంత్రత కోరకని నసింపకము. నీవు విద్యావంతురాలవై గుణవంతురాలవై గృహపీఠమున అధిష్ఠించి నీతండ్రిని నీసోదరుని నీ భర్తను పుత్రుని నీ కుశాగ్రబుద్ధిచే మంచి దారిని పెట్టిననాడు నీకు స్వేచ్ఛలేదా? అట్టి స్వేచ్ఛనే కోరుము. శక్తులలోకల్ల ప్రథమురాలు శక్తి. ఆమె స్త్రీరూపిణియే. సంగీతమునకు సాహిత్యమునకు అగ్రాసనము వహించు మాత సరస్వతి స్త్రీజాతిలోనిదే కాదా? దరిద్రదావానలంబును తన కరుణాకటాక్ష వీక్షణములచే చల్లార్పగల సాధ్వి లక్ష్మి. ఆమె స్త్రీ కాదా? ధర్మము స్థాపింప పుత్రులనుకన్నవారు ఎందరోకలరు వారినందను ఇక్కడ వ్రాయుట నాతరముకాదు. విద్యాధికురాలవై విశేషించి గుణవంతురాలవై నీగృహమునకు అధిపతివై నిన్ను ప్రేమించునట్లు పుత్రులకు విద్యగరపిననాడు అతడు భార్యను

ప్రేమించుట ఎరుగడా ? ఒకచో రత్నముగా పరిగణింపబడిన వేరొకచో రాయి ఎట్లగును చెరుకు కర్రను జ్ఞానముకలవానికి యిచ్చిన దానిలోనున్న మధురమునే స్వీకరించును. పశువో? దానిని అంతయు దిగమ్రింగును. మధుకరి పూవు చెడకుండ దానిలోనున్న తేనెను గ్రోలును. అట్లనే నీవును మంచినిగ్రహించి నీ గృహమును స్వర్గముగా చేసికొనుము. ఓర్పు అలవడిననాడే యీ సంసారసాగరమునకు ఎదురు యీదగలవు. తేజోవిరాజమానమగు సంతానముగలిగిననాడే నీకు స్వేచ్ఛ. బాలుని జీవితము పట్టి బంకమట్టితో చేసిన బొమ్మ వంటిది. దానిని ఆకళావినోది ఎన్నిరూపములగానైనా త్రిప్పగలడు. ఎండినలతకు జాతరూర్పతరమా! మొక్కప్పుడు వంగనిది మ్రానప్పుడు వంగునా అనుసామెత మనము వినుచునేయున్నాము. బాలుడు తల్లి చేతిలోనిమట్టిబొమ్మ ఆమెవానికే రూపమునుయిచ్చునో అట్లే మెలగును. కావున ఓ ఆంధ్రసోదరీ శాంతవీరులగు పుత్రులనుకను వారు నవరత్నఖచితమగు కిరీటములుతాల్చివచ్చి నీపాదాక్రాంతులై మ్రొక్కిన ఆ పద్మరాగకాంతులు నీపాదపద్మములకు శోభగల్గించును అట్టి స్థానమునకై ప్రయత్నింపుము. అంతకన్న స్త్రీజాతికి ప్రకృతిలో స్వేచ్ఛ వేరొండునా యీపాపపుకళ్లకు కనుపించుటలేదు. సోదరీ! నీస్వేచ్ఛాజీవనమునకు నా యీమాటలు అడ్డావచ్చుచో క్షమింతువుగాక!

—సీతాదేవిగారు.

కల్లుత్రాగితే గడ్డంగొరిగి
గాడిదమీద ఎక్కిస్తారు.

గాంధి మహాత్ముడు, మద్యపాన నిషేధాన్ని గురించి, తన ఆదేశాన్ని వెల్లడి చేసినప్పుడు, ఇండియా ప్రజలు అంతా సమ్మతించారు. ఆరీతిగానే, ఈజిప్టులో కొంతమంది ఒక సంఘంగా బయలుదేరి మహాత్మాజీ సందేశాన్ని అమలులో పెట్టారు.

ఈజిప్టులో, మద్యపాన నిషేధంకోసం పూర్వం చాలామంది ప్రయత్నించారు. కాని దాన్ని సరియైన పరిస్థితిలోనికి తీసుకురాలేక పోయారు; ఈ మద్యపాన నిషేధక సంఘము ఉమార్, తస్సాన్, పాషా. అధ్యక్షతక్రింద ఈజిప్టుదేశం అంతా, ప్రచారం చేస్తున్నారు.

ఆ కమిటీ, ఈజిప్టు ఆరోగ్య శాఖామంత్రికి. నిషేధపుటుత్తర్వు. జారీ చేయవలసిందనీ. ఒక ఫర్మానా పంపారు. దాని మూలంగా ఆ కౌన్సిల్‌లో చర్చ జరిగాక, నిషేధపుటుత్తర్వు శాశ్వతంగా అమలులోనికి తీసుకు రావడంచాలా కష్టమని ఆలోచించారు. అందుచే సారాయి దుకాణాలు పగలు తెరచి ఉంచరాదని రాత్రి 10 గంటలు దాటాక. ఉంచాలని ఉత్తర్వు చేసారు. అంగడివాళ్ళ లైసెన్సు ఐపోయేవరకు ఈపద్ధతిగా నిషేధపుటుత్తర్వు అమలులో ఉంచారు. లైసెన్సు ఐపోయాక క్రొత్తలైసెన్సు. దేశంలో ఎవ్వరికి ఇవ్వకూడదని. కౌన్సిల్ ప్యాస్ చేసింది.

హెడ్జాజ్, యెమెన్, బహ్రీయన్. అనే ఈ మూడు అరబ్బుదేశాలు, పూర్తిగా మద్యపానాన్ని నిషేధించాయి. [illegible] కాకుండా. అక్కడ ఉన్న యూరోపియ[illegible] ళకు లైసెన్సులు ఐన పిదప మళ్ళీ ఇవ్వడంలేదు. ప్రతివాడు ఈఉద్యమంలో చాలా పట్టుదలతో పనిచేస్తున్నారు.

ఈ మూడు దేశాలలో. యెమెన్‌లో బహుతీక్షణంగా ఉంది నిషేధం. ఏ అరబ్బీయుడైనా. మద్యం సేవించాడని తెలిస్తే. ప్రభుత్వంవిధించే శిక్షకు పాత్రుడౌతాడు. అదే కాకుండా, వానిగడ్డం గొరిగించి. గాడిదమీద ఊరంతా ఊరేగించి వానిని అవమానంగా చూస్తారు— అక్కడ వారి మతాచార ప్రకారం. పొడుగాటి గెడ్డాన్నిగాన్ని, తీసివేస్తే, వాడొక, నీచునివలె ఎంచబడతాడు. బ్రహీయన్ రాజ్యంలో, ఓడ వచ్చిందనే సరికి, వారి వారి స్నేహితుల్ని, బంధువుల్ని చూడ్డానికి, వెళ్ళనిచ్చేవారు, ప్రభుత్వం. ఈ నిషేధం వచ్చినప్పటినుండి, అవంక మీద, ఓడలో ప్రవేశించి, మత్తుపదార్థాల్ని, అక్కడ సేవించడం మొదలుపెట్టారు. ఇది కనిపెట్టి ప్రభుత్వం, కఠినమైనచట్టం అమలులో ఉంచారు. ఓడమీదకు వెళ్ళటకు, ముందు పోలీసు అధికారులవద్దనుండి ఉత్తర్వు పుచ్చుకొని, ఒక డాక్యుమెంటు వ్రాసి ప్రభుత్వానికి అందజేయాలి. ఓడమీదకు వెళ్ళాక, కొంతమంది. ఎక్సైజు ఇన్‌స్పెక్టర్లు. మరి ఇతర ఉద్యోగులు, వారిని తణిఖీచేస్తారు.

ఓడమీదనుండి దిగివచ్చేటప్పుడుకూడా, ప్రతివాడ్ని తణిఖీచేయడానికి, కొంతమంది ఉద్యోగస్తుల్ని నియమించారు. ఎక్కడ, ఏమూల మూలల్లో ఉన్న పల్లెటూళ్ళల్లో ఐనా సరే, ప్రచారం, తీవ్రంగా సాగుతూఉంది. ప్రతి మహమ్మదీయుడు దీనికి కంకణం కట్టుకున్నాడు. మహమ్మదీయులకు, పవిత్రస్థానాలుగా ఎంచబడే, మక్కా, మదీనాలలోని వారు. నిషేధపుటుత్తర్వును శిరసావహించారు. వారు దైవభక్తిగలవారు. మతభక్తి కలవారగుటచే త్రాగుడు వారి పవిత్రతకు భంగమని, నిషేధంకొరకు చాల శ్రద్ధ పూనుకొన్నారు. ఈజిప్టులోను. ఈజిప్టు చుట్టుప్రక్కలఉండే వారికైనాసరే మద్యపానం, అంటే ఏమిటో కూడా వారికి తెలియకుండా ఉంది ఇప్పుడు—మద్యపాన నిషేధపు ఉద్యమంలో, వ్యయప్రయాసలకోర్చి చాలా మంది మహమ్మదీయు

లు, అరబ్బులు తిరిగి ప్రచారం సలిపారు. అందువల్లనే, ఇట్టి వృద్ధిలోనికివచ్చింది. ఈజిప్టు ఆరోగ్య మంత్రి, ఉద్యమోద్ధారకులకు తన కృతజ్ఞతా పూర్వక వందనాలు అర్పిస్తున్నాడు. తనుకూడా అనేక విధాల నిషేధంకొరకు పాటుబడుతూ ఉన్నాడు.

* * *

చీనాలో హనుమంతులు

పూర్వం రాముడు లంకమీద దండయాత్ర సాగించినప్పుడు అతనికి వానరసేన సహాయపడిందని వాల్మీకి రామాయణంలో వుంది. ఆవానరసేన నాయకుడు హనుమంతుడు అని మనదేశంలో ఆబాలగోపాలమూ యెరుగును. ఆనాడు దక్షిణాపథంలోని కోతిమూకలకు యెవరైనా యుద్ధ సంబంధమైన తరిబియతును యిచ్చియుండాలనిపిస్తున్నది.

యుద్ధ సమయములలో కోతులను వుపయోగించే ఆచారము యీనాటికికూడావుంది. చీనా నాయకులు కొందరు వందలు వేలకొలది కోతులను పెంచుతూవుంటారు.

చీనాలోని ఒక తరహా కోతులకు తోకలు వుండవు. నాలుగు అడుగులయెత్తు వుంటవి. ఈ కోతులకు ఒక వింతతరహా తరిబియతును యిస్తూవుంటారా దేశీయులు. మొట్టమొదట చిన్న కోతులను పట్టుకొనివస్తారు. ఒక్కొక్క కోతిని ఒక్కొక్కచిన్న గుడిసెలో వేరువేరుగా వుంచుతారు. ప్రతిరోజూ యీ కోతిని ఒక్కొక్కదానికి పదేసి అడుగుల పొడుగైన త్రాటినికట్టి బయటకు వదలుతారు. ఈ త్రాడు అతిసూక్ష్మంగా వుంటుంది. కొంచం దూరములో ఒక జెండాకట్టి ఆ ప్రాంతములో వదలుతారు. ఆ జండాకు రెండువైపులా మరొక రకమైన జండాలు వుంటవి. ఆ కోతి తిన్నగా వెళ్ళి మధ్యగా వున్న జండా తేవాలి. అలా వెళితే ఆ కోతినినమ్మి విడువవచ్చునని సరియైన తరిబియదు పొందినదనీ ఆ కోతులను తరిబియదు చేసేవారు అనుకుంటారు. ఆ కోతి. మధ్యజెండాకువెళ్ళి దానిని తిరిగి తీసికొని వస్తే దానికి ఆరోజు మంచి ఆహారము పెడతారు. ఆజెండాగాక యితర వస్తువులనుగాని ఆ కోతి తీసికొనివచ్చిందా దానిని శిక్షిస్తారు.

ఈవిధంగా తరిబియతు పొందిన వందలకొలది కోతులను ఒక్కొక్క సేనానాయకుడు తనవద్ద అట్టే పెట్టుకుంటాడు. శత్రుసేనలను యెదుర్కొనదలచినపుడు. వారిని హడలెత్తించడానికి వారిని అల్లకల్లోలము పాలయేటట్లు చేయడానికి రాత్రిసమయములో యీకోతులను వదలుతారు. ఆకోతులు నిద్రపోతూవున్న శత్రుసేనలయొక్క శిబిరములకు పోయి నానాగోలా చేస్తవి. అంతా అల్లకల్లోలము తప్ప మరి యింకొకటి వుండదు. ఇదేసమయముగా ఆచీనా సేనానాయకుడు తన సైన్యములతో వెళ్ళి శత్రుసేనల మీదపడి వారిని హత మార్చును.

ఈధోరణి యుద్ధములు చేయడము చీనాలో యీనాటికికూడావుంది.

—ప్రజాబంధు.

* * *

చలికాలమైనా కప్పుకోనక్కరలేని ఉపాయం

తెలుగుదేశంలో చలికి సామాన్యంగా ఒక్కటేదుప్పటి కప్పుకుంటే చాలు. కాలం గడుస్తుంది. కాని ఉత్తరదేశంలోనూ, ఇంకా శీతలదేశాలలోనూ, పట్టపగలే గజగజలాడించే చలికాలంలో, తగినన్ని దుస్తులు లేకపోతే రాత్రి గడవదు. ఎంత బరువైనప్పటికీ పరుపులూ బొంతలూ కప్పుకొని తీరాలి ఆప్రాంతాలలో. ఇకముందు ఈ యిబ్బంది వుండదనితోస్తుంది. అమెరికాలోని జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీకి చెందిన డబ్లియు. కె. కీర్ స్లే గారు, ఎలెక్ట్రిక్ పక్క ఒకటి కనిపెట్టారు. ఈపక్కమీద పండుకొంటే ఎంత చలికాలంలో నైనా ఏమీ కప్పుకోనక్కర .లేకుండానే వెచ్చగా వుంటుంది. రెండు పలుచని దుప్పట్లు జోడించి వాటిమధ్య, సన్నని మెత్తనితీగ ఒకటి అంతటా సరిసమంగా సర్దుకొని వుండేటట్టుగా అల్లితయారుచేశా డాయన ఈకొత్త రకం పక్క. కాళ్ళదిక్కున, తీగలోనికి విద్యుత్తు ప్రవేశపెట్టడానికి ఏర్పాటుంటుంది. మామూలుగా ఇళ్ళలో విద్యుద్దీపాలు వెలిగించుకోడానికి వాడుకొ

శక్తినే పక్కలో ప్రవహింపజేయడానికీ వాడవచ్చు ఎటువచ్చీ, దానిని ప్రత్యేకంగా తయారుచేసిన ఒక పెట్టెలోంచి ప్రవహింపజేసి 23 వోల్టుల శక్తి అయేటట్టు తగించి ఆ తరువాత పక్కలో ప్రవేశ పెట్టుకోవాలి. ఆ పెట్టె తలాపుదిక్కున చేతికి అందేటట్టుగా వుంచుకొని, పక్కమీద ఒత్తిగిలి కొస్త మీట నొక్కుకుంటే చాలు, ఆపాదమస్తకం హాయిగా వెచ్చనెక్కుతుంది. కంబళ్ళు దొంతరగా ముసుగుపెట్టుకొని బాధపడ నగత్యముండదు. చలి ఎంతవున్నా సరిపడిన వెచ్చకలిగేటట్టు చేసుకోడానికి మీటలవల్లనే ఏర్పాటుంటుంది. మనిషికి ఏవిధమైన అపాయమూ లేకుండా కట్టుదిట్టాలన్నీ చేయబడ్డాయి యంత్రలో. అవసరం లేనప్పుడు పక్కతీసిమడత పెట్టుకోవచ్చు. మాసిపోతే వుతికించుకోనూవచ్చు.

—విజ్ఞానం.

* * *

ఇంగ్లండు సముద్రంలో కుంగిపోతున్నది

ఇంగ్లాండుదేశం ఒక చిన్నద్వీపం అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆద్వీపానికి ప్రస్తుతం ఒక ప్రమాదావస్థ సంభవించిందని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఉత్తరదిశనున్న భూభాగం సముద్రమట్టంకంటే పైకి పోతున్నది; దక్షిణాన ఆనాటి కొనాడు కిందికి కుంగిపోతున్నది.

దీనిలో విపరీతమైన విషయమేమీ లేదు. ప్రస్తుతం ప్రపంచం అంతటిలోనూ ఒకచోట భూభాగం కుంగిపోవడమూ, మరొకచోట పైకిలేవడమూ సంభవిస్తూనే ఉన్నట్టు పరిశోధనలవల్ల తెలుస్తున్నది.

దీనికి కారణం ఒకటే: శీతోష్ణస్థితిభేదం. శీతోష్ణస్థితి భేదాలవల్ల ఉపరిభాగంభూమి ఒకచోట ముడుచుకుపోవడమూ, మరొకచోట విస్తరించడమూ జరుగుతుంది. ఉపరిభాగంకంటె, అంతర్భాగమే ఎక్కువగా ఘనీభవించి ఉంటుంది. అంచేత అంతర్భాగంలో ఎంత స్వల్పచలనం ఏర్పడ్డా, ఉపరిభాగం దాక సులభంగా పాకిపోతుంది.

గత యాభై ఏండ్లలోనూ గ్రేటుబ్రిటను భూమి మట్టంలో ఏడంగుళాల వ్యత్యాసం కనపడుతున్నది.

—ప్రజామిత్ర



నెల్లూరు శ్రీరామాఫిలిమ్సువారి 'చిత్రనళీయము' ఫిల్ములోని ఒక అపూర్వదృశ్యము.

"ఆంధ్రభూమి" పుస్తకపీఠము

౨౦౦ బ్రహ్మోత్తరఖండము

శ్రీస్కాంద పురాణాంతర్గతమగు బ్రహ్మోత్తర ఖండము. ఆంధ్రతాత్పర్యసహితము. ఆంధ్రతాత్పర్యము శ్రీయుత పోతుకూచి రామమూర్తిశాస్త్రి గారిచే వ్రాయబడినది. ఇరువదిరెండు అధ్యాయముల గ్రంథము. బ్రహ్మోత్తరఖండము ఆంధ్రులకు చిరపరిచితమైనది. పద్యకావ్యముగను గద్యకావ్యముగను అది తెనుగులోనికి దిగుమతిఅయివున్నది. ఇపుడు దానిని శాస్త్రిగారు యథామూలముగ అనువదించిరి. యీఖండమున శివప్రభావము, శివపూజా విధానము రుద్రాక్షప్రభావము మున్నగువిషయములు విస్తరింబడినవి. చక్కనికథలుగలవు. ఎడనెడ మహావాక్యరత్నములు గలవు. మచ్చునకుకొన్ని :

(1) మనస్సునందుపుట్టిన కోరికను జీవించినపురుషుడు ఎన్నిసంవత్సరములకయినా అనుభవించగలడు.

(2) కామోద్రేకముచే స్త్రీలును, రాజసేవచే 'బ్రాహ్మణుడును' బ్రాహ్మణాపకారముచే క్షత్రియుడునూ, విషయసుఖములను కోరుటవలన సన్యాసులునూ నాశనమందుచున్నారు.

(3) కుక్కముట్టుకొనుటచే నన్నమున్నూ, కల్లుపోయుటచే పాలునూ, కుష్టువ్యాధిచే నందమున్నూ, వ్యభిచారి స్త్రీచేవంశమూ నాశనమొందును.

(4) శరణుజొచ్చినవారినిన్ని. యార్తులనున్ను రక్షించుట మహాధర్మము. మహారాజులు యర్థప్రాణములచే నితరుల రక్షించుచునురు. అట్టిగూపప్రతిక్షణ లేనిరాజులు జీవన్మృతులుగదా !

తాత్పర్యముయొక్క శైలిని నిరూపించుటకీ మచ్చువాక్యములు చాలును. ఇట్లే శ్రీశాస్త్రిగారు ఇతర ప్రసిద్ధపురాణములను తెలుగునవెలయించుచో భాషాపోషకమగును. పౌరాణికవాఙ్మయ ప్రియులగు ఆంధ్రులు శాస్త్రిగారికీ విషయమున తగుపోషణ ప్రోత్సాహములను కలిగింతురుగాక! డెమ్మిసైజున 450 పుటలు. వెల రు 2-8-0. వలయువారు గ్రంథకర్తపేర ఆర్యాపురము, రాజమండ్రి వ్రాయునది.

౨౦౧ గర్వభంగము

నాలుగు అంకముల నాటకము. నాలుగు అంకములందును ఒకొకదానియందు బలరామగర్వభంగము, గరుడగర్వభంగము, సత్యాగర్వభంగము, అంజనేయగర్వభంగము అనునాలుగు గర్వభంగములును వరుసగ వర్ణింపబడినవి. బహుళగ్రంథకర్తలగు అయినాపురపు సుందరరామయ్యగారు రచియించినది. శైలిసులభమైనది. కథలెస్సగ సూచితమగుచున్నది. ఏమాత్రము విద్యాగంథమున్నవారైనను కాలక్షేపముకొరకు చదువవలసిన గ్రంథశ్రేణికిచేరినదగుట యీగర్వభంగము ఇప్పటికి రెండుతడవులు ముద్రితమైనది. డెమ్మీసైజున 90 పుటలు. వెల 0-12-0 అణాలు. ప్రతులకు గ్రంథకర్తపేర రాజమండ్రి వ్రాయునది.

Printed at The Andhrabhumi Printing Works, Vepery, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.